

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం I జనవరి 2026 16 పేజీలు





2లో

## నూతన సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రజలు

### 2025కు వీడ్కోలు నేడు న్యూ ఇయర్ వేడుకల నిర్వహణ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో : నూతన సంవత్సరం 2026 కు ప్రజలు స్వాగతం పలికారు. 2025 డిసెంబర్ 31 అర్ధరాత్రి ప్రజలు పాత సంవత్సరానికి గుడ్ బై చెబుతూ నూతన సంవత్స రానికి స్వాగతం పలికారు. బాణాసంచా కాల్చారు. సంబరాలు చేసుకున్నారు. న్యూ ఇయర్ డేను ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. నూతన సంవత్సర వేడుకల సంస్కృతికి కొలమానం వార్షిక క్యాలెండర్లు. క్రీస్తు పూర్వం 45వ సంవత్సరంలో జూలియస్ సీజర్ జూలియన్ క్యాలెండర్ను ప్రవేశపెట్టారు. ఈ క్యాలెండర్ సూర్యుని చుట్టూ భూమి తిరగడానికి పట్టే సమయం ఆధారంగా రూపొందించారు. క్యాలెండర్ ను ప్రవేశ పెట్టినపుడు సంవత్సరాన్ని మొదలుపెట్టే రోజును సీజర్ ఎంచుకోవాల్సి వచ్చింది. రోమన్లకు జనవరి నెల ప్రముఖమైనది.

## మంత్రి టూర్‌లో ప్రోటోకల్ ఉల్లంగన

### సమీక్ష సమావేశంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో లేని మంత్రి లక్ష్మణ్ ఫోటో

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రాష్ట్ర ఎస్సి,ఎస్టీ, దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార పర్యటనలో అధికారుల నిర్లక్ష్యం పరకాష్టకు చేరింది. జిల్లా కలెక్టరేట్‌లో భూపాలపల్లి, హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో శాఖకు సంబంధించిన మంత్రి ఫోటోనే లేకపోవడంతో కలకలం రేగింది.




16లో

## ప్రకృతి అందాల ఖిల్లా .. ములుగు జిల్లా

పర్యాటకులకు భూతల స్వర్గధామంగా జిల్లాలో ప్రకృతి అందాలు

భక్తి,ఆనందం,ఆహ్లాదంతో పాటు చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు

పర్యాటకులకు సాదర ఆహ్వానం పలుకుతున్నామన్న మంత్రి సీతక్క




2లో

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : ములుగు జిల్లా పర్యాటకులకు భూతల స్వర్గధామంగా ఉందని,సహజ సిద్ధ ప్రకృతి అందాలు, భక్తి, ఆనందం, ఆహ్లాదంతో పాటు చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు నెలవై ఉన్నాయని, ములుగు జిల్లా పర్యాటక అందాలను చూడటానికి వచ్చే పర్యాటకులకు సాదర ఆహ్వానం పలుకుతున్నాం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.

## తోడు కోసం పులి తండ్లాట

జిల్లాలో పెరిగిన పులుల సంచారం.

ఆడ పులి కోసం జిల్లాలో ప్రవేశించిన మగ పులి

తడోభా టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి జిల్లాలోకి ప్రవేశించిన మగపులి

పులుల ప్రత్యుత్పత్తి సమయం కావడంతో తోడును వెతుకుతూ జిల్లా దాటిన పులి

2లో

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త : పెద్దపులుల సంచారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రోజురోజుకు పెరిగిపోతుంది. జిల్లాలో విస్తారంగా అడవులు ఉండటంతో పులులు జిల్లాకు వచ్చి పోతున్నా యి. పులి తన నివాసంను ఏర్పారుచుకునేంత యోగ్యమైన అటవీ జిల్లాలో ఉన్నప్పటికి పులులు చుట్టపుచూపుగా వచ్చిపోతున్నాయి. ఇటీవల జిల్లాలో సంచరించిన పెద్దపులిని అటవీశాఖ అధికారులు మగపులిగా గుర్తించారు. మగపులి వయస్సును దాని పాదముద్రలను బట్టి 4 సంవత్సరాలకు పైబడి ఉంటుందని అధికారులు గుర్తించారు. తడోభా టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి పులి జిల్లాకు వచ్చినట్లు గుర్తించిన అధికారులు తోడు కోసం వెతుకుతూ జిల్లాలో ప్రవేశించినట్లు అంచనాకు వచ్చారు. నవంబర్‌ను నుంచి ఏప్రిల్ వరకు పులులు జతకట్టే సమయం కావడంతో ఆడపులి తోడు వెతుకుతూ మగపుల్లి జిల్లాను దాటి ములుగు జిల్లాలోకి ప్రవేశించింది.



## సిండి కేటుగాళ్లు



బెల్ట్‌షాప్ కావాలా..

రూ.20 వేలు...

గణపురం మండలంలో

బెల్ట్‌షాప్‌లకు భలే గిరాకీ

వాడవాడల్లో బెల్ట్‌షాప్‌లు...

అధిక ధరలతో విక్రయాలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండ లంలో బెల్ట్‌షాప్‌లకు భలే గిరాకీ ఉంది. బెల్ట్‌షాప్ పెట్టుకోవాలంటే రూ. 20 వేలు సిండికేట్‌కు అడ్వాన్స్ ఇస్తేనే మద్యం కొనుగోలు చేసుకునే అవకాశం ఉంది. అడ్వాన్స్ చెల్లించ కుండా బెల్ట్‌షాప్‌కు మద్యం సరఫరా చేయటం లేదు. ప్రభుత్వం మాత్రం బెల్ట్‌షాప్‌ల విషయంలో కఠినంగా ఉన్నా, సిండికేట్ దారులు మాత్రం బెల్ట్‌షాప్‌లను ప్రోత్సహిం చటం జరుగుతోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని గణపురం మండలంలో మందు ప్రియులను సిండి కేటుగాళ్లు నిండా ముంచుతున్నారు. నిభందనల ప్రకారం పనిచేయాల్సిన వైన్స్ సమయానికి కన్నా ముందుకు మూసి వేసి అట్టి సరుకులను బెల్ట్ షాపులకు తరలించి అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నారు. బెల్ట్ షాపులలో మద్యం ధరలు పెంచి అమ్మకాలు చేస్తున్నా సంబందిత శాఖ మాత్రం ప్రేక్షకపాత్ర పోషిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

2లో

గణపురం(భూపాలపల్లి), ప్రభాతవార్త

# ప్రకృతి అందాల ఖిల్లా : ములుగు జిల్లా.

### పర్యాటకులకు భూతల స్వర్గధామంగా జిల్లాలో ప్రకృతి అందాలు.

### భక్తి,ఆనందం,ఆహ్లాదంతో పాటు చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు

### పర్యాటకులకు సాదర ఆహ్వానం పలుకుతున్నామన్న మంత్రి సీతక్క.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త :** ములుగు జిల్లా పర్యాటకులకు భూతల స్వర్గధామంగా ఉందని,సహజ సిద్ధ ప్రకృతి అందాలు,భక్తి,ఆనందం,ఆహ్లాదం తో పాటు చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు నెలవై ఉన్నాయని,ములుగు జిల్లా పర్యాటక అందాలను చూడటానికి వచ్చే పర్యాటకులకు సాదర ఆహ్వానం పలుకుతున్నాం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.బుధవారం తాడ్వాయి మండల కేంద్రంలో ఎకో టూరిజం ఏటూరునాగారం వైల్డ్ లైఫ్ లోని తాడ్వాయి వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ రేంజ్ ,తాడ్వాయి హట్స్,రెండు సఫారీ వాహనాలను మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డి.ఎఫ్.ఓ. రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తాడ్వాయి హట్స్ ఆవరణలో ఉన్నటువంటి వివిధ జాతులకు చెందిన వృక్షాల గూర్చి,అరుదైన జాతుల వృక్షాల గురించి వాటి ప్రయోజనాల గురించి పూర్తి వివరాలను మంత్రి సీతక్క కు డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ వివరించారు. సఫారీ వాహనంలో పర్యటించిన మంత్రి సీతక్క. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి సధీర్ రామ్ నాథ్ కేకన్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి సఫారీ వాహనంలో తాడ్వాయి వైల్డ్ లైఫ్ రేంజ్ సుమారు 7 కిలోమీటర్ల మేర పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో ఎకో టూరిజం ఏటూరునాగారం వైల్డ్ లైఫ్ లోని తాడ్వాయి వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ రేంజ్ లోని తాడ్వాయి హట్స్ ను ఆధునీకరణంగా సుందరీకరించి ప్రకృతి నీ ఆరాధించే పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. ములుగు జిల్లా... పర్యాటకాల ఖిల్లా.తాడ్వాయి వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ రేంజ్ పరిధిలోని తాడ్వాయి మండల కేంద్రంలో జాతీయ రహదారికి పక్కన 6 హట్స్ ను,18 కిలోమీటర్లు మేర సఫారీ చేయడానికి 2 సఫారీ వాహనాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ములుగు జిల్లా పేరు చెప్పగానే ఎంతోమంది పర్యాటకులకు ఆనందాన్ని ఆహ్లాదాన్ని భక్తితో పాటు చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పర్యాటక ప్రదేశాలు గుర్తుకు వస్తాయని అన్నారు.పర్యాటకులు భక్తులు ములుగు ప్రాంతానికి రావడంతోనే ఆది దేవత ఘట్టమ్మ తల్లిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని,ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ప్రపంచ పర్యాటకులను సైతం ఆకట్టుకుంటుందని, రామప్ప సరస్సు మధ్యగల ద్వీపకల్పంలో నూతనంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని త్వరలోనే పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని స్పష్టం చేశారు. పర్యాటకుల మదిని దోచిన ప్రకృతి ప్రసాదిత వనరులు అనేకం.ప్రకృతి సహజ సిద్ధంగా కొండల మధ్య కాకతీయులు నిర్మించిన లక్నవరం సరస్సు ప్రకృతి ప్రేమికులను ఎంతగానో ఆకట్టుకుంటుందని, వచ్చే పర్యాటకులకు మరింత సౌకర్యాలు కల్పించే విధంగా సరస్సు మధ్యలో కాటేజీలను నిర్మించడం జరిగిందని,ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర , తెలంగాణ కుంభమేళాగా పేరు ప్రఖ్యాతలు గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను కూడా ప్రజా ప్రభుత్వం 251 కోట్ల రూపాయలతో ఆలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే జాతరకు భక్తులు విచ్చేసి జాతరను విజయవంతం చేయాలని కోరారు. పసర తాడ్వాయి జాతీయ రహదారి నుంచి మూడు కిలోమీటర్ల దట్టమైన అటవీ ప్రాంతంలో ఇసుక తీన్నెలు కలిగిన బ్లాక్ బెర్రీ ఐలాండ్ ను మరల పునః ప్రారంభించడం జరిగిందని ఇక్కడికి వచ్చే పర్యాటకులకు నైట్ క్యాంప్ విడదీ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఆయుర్వేద మూలికలు కలిగిన ప్రాంతంగా పేరు పొందిందని,తెలంగాణ నయాగరా బొగత వాటర్ ఫాల్స్ చూపరులను ఇట్టే ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ ఎఫ్డిఓ రమేష్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెల్‌కం 2026

### నూతన సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రజలు

### 2025కు వీడ్కోలు నేడు న్యూ ఇయర్ వేడుకల నిర్వహణ

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో**

నూతన సంవత్సరం 2026 కు ప్రజలు స్వాగతం పలికారు. 2025 డిసెంబర్ 31 అర్ధరాత్రి ప్రజలు పాత సంవత్సరానికి గుడ్ బై చెబుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. బాణాసంచా కాల్చారు. సంబరాలు చేసుకున్నారు. న్యూ ఇయర్ డేను ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. నూతన సంవత్సర వేడుకల సంస్కృతికి కొలమానం వార్షిక క్యాలెండర్లు. క్రీస్తుపూర్వం 45వ సంవత్సరంలో జూలియస్ సీజర్ జూలియన్ క్యాలెండర్ను ప్రవేశపెట్టారు. ఈ క్యాలెండర్ సూర్యుని చుట్టూ భూమి తిరగడానికి పట్టే సమయం ఆధారంగా రూపొందించారు. క్యాలెండర్ ను ప్రవేశపెట్టినపుడు సంవత్సరాన్ని మొదలుపెట్టే రోజును సీజర్ ఎంచుకోవాల్సి వచ్చింది. రోమన్లకు జనవరి నెల ప్రముఖమైనది. దేవత జనస్ పేరిట ఏర్పడిన నెల జనవరి. రోమన్లు ఆరాధించే జనస్ కు రెండు తలలు ఉంటాయి. ప్రారంబాల దేవతని కూడా అంటారు. ఈ నేపథ్యంలోనే రోమన్లు జనవరి నెలలో ఎంచుకున్నారు. ఐదవ శతాబ్దంలో రోమన్ల సామ్రాజ్యం పతనమై క్రైస్తవ అధికారం వచ్చింది. క్రైస్తవ దేశాలు ఎక్కువ శాతం మార్చి 25న కొత్త సంవత్సరము జరుపుకోవాలని అనుకున్నారు. కానీ పోప్ 13వ గ్రేగోరి 16వ శతాబ్దంలో గ్రెగోరియన్ క్యాలెండర్ను ప్రవేశపెట్టారు. 1752లో దేశ పార్లమెంటు ఒక చట్టం తెచ్చింది. ఐరోపాతో పాటుగా ఇంగ్లాండ్ కూడా కొత్త సంవత్సరాన్ని జనవరి ఒకటవ తేదీన జరుపుకునేటట్లు ప్రకటించింది. ప్రస్తుతం ఎన్నో దేశాలు గ్రెగోరియన్ క్యాలెండర్ను ఉపయోగిస్తున్నారు. అందుకే ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీ రాత్రి సంబరాలు ప్రారంభించి జనవరి ఒకటికి స్వాగతం పలుకుతారు. నేడు నూతన సంవత్సర వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వము ఆప్షనల్ హాలిడే మాత్రమే ప్రకటించింది. పబ్లిక్ హాలిడే ఇవ్వలేదు. ఈ నేపద్యంలో విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాల యాలు పనిచేస్తాయి. ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో నేడు కేకులు కట్ చేసి నూతన సంవత్సర వేడుకల సంబరాలను జరుపుకొనున్నారు. పలు రకాల కార్యక్రమాలను నిర్వహించనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు నూతన సంవత్సర ప్రాధాన్యతను తెలియజేయనున్నారు. తెలుగు సంవత్సరాది ఉగాదితో ప్రారంభం కాగా ఆంగ్ల సంవత్సరము జనవరి 1వ తేదీన ప్రారంభమవుతుంది. ఇది ఇలా ఉండగా నూతన సంవత్సర వేడుకల్లో హద్దు మీరితే చర్యలు తీసుకునేందుకు పోలీస్ శాఖ సిద్ధమైంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూస్తున్నారు. బుధవారం రాత్రి పకడ్బందీ చర్యలకు ప్రణాళికల రూపొందించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని అన్నిచోట్ల సాయంత్రం 6 గంటల నుంచి తనిఖీలు ప్రారంభించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగకుండా పోలీస్ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రజలు భయాందోళనకు గురయ్యే విధంగా బాణాసంచా కాల్చటము డీజేలు ఏర్పాటు చేయటము నిషేధించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే యజమానులపై కేసులు నమోదు చేస్తున్నారు. రహదారులపై కేక్ కట్ చేయకుండా చర్యలు తీసుకున్నారు. ఆంక్షలు అతిక్రమించకుండా చర్యలు చేపట్టారు. గాలిపటాలు ఎగరేసేందుకు చైనా మాంజా ఉపయోగించవద్దని పోలీసు అధికారులు సూచించారు. ఫ్యాన్సీ షాపులు గాలిపటాల విక్రయ కేంద్రాలపై పోలీసులు నిగా ఉంచారు. 2025 సంవత్సరానికి గుడ్ బై చెబుతూ కొత్త సంవత్సరానికి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నేడు సంబరాలను ఘనంగా జరుపుకొనున్నారు.

# తోడు కోసం పులి తండ్లాట

### జిల్లాలో పెరిగిన పులుల సంచారం.

### ఆడ పులి కోసం జిల్లాలో ప్రవేశించిన మగ పులి

### తడోభా టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి జిల్లాలోకి ప్రవేశించిన మగపులి

### పులుల ప్రత్యుత్పత్తి సమయం కావడంతో తోడును వెతుకుతూ జిల్లా దాటిన పులి

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, డిసెంబరు 30 :** పెద్దపులుల సంచారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రోజురోజుకు పెరిగిపోతుంది. జిల్లాలో విస్తారంగా అడవులు ఉండటంతో పులులు జిల్లాకు వచ్చి పోతున్నాయి. పులి తన నివాసంను ఏర్పారుచుకునేంత యోగ్యమైన అటవీ జిల్లాలో ఉన్నప్పటికి పులులు చుట్టపుచూపుగా వచ్చిపోతున్నాయి. ఇటీవల జిల్లాలో సంచరించిన పెద్దపులిని అటవీశాఖ అధికారులు మగపులిగా గుర్తించారు. మగపులి వయస్సును దాని పాదముద్రలను బట్టి 4 సంవత్సరాలకు పైబడి ఉంటుందని అధికారులు గుర్తించారు. తడోభా టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి పులి జిల్లాకు వచ్చినట్లు గుర్తించిన అధికారులు తోడు కోసం వెతుకుతూ జిల్లాలో ప్రవేశించినట్లు అంచనాకు వచ్చారు. నవంబర్‌ను నుంచి ఏప్రిల్ వరకు పులులు జతకట్టే సమయం కావడంతో ఆడపులి తోడు వెతుకుతూ మగపుల్లి జిల్లాను దాటి ములుగు జిల్లాలోకి ప్రవేశించింది.

### . ఆడ పులి తోడు వెతుకుతూ 250 కిలోమీటర్లు దూరం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈనెల 27వ తేదిన చిట్యాల మండలం జడల్‌పేట శివారులో ఎద్దుపై పెద్దపులి దాడిచేయడంతో జిల్లాలో పెద్దపులి సంచారం మళ్లీ వెలుగులోకి వచ్చింది. 2025 ఏడాదిలో జనవరి నుంచి ఏప్రిల్‌వరకు జిల్లాలో పులల కదలికలు నమోదు అయ్యాయి. మళ్లీ ఇప్పుడు పులి సంచారిస్తుండటంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తం అయ్యి పులి అడుగులను గుర్తించి మగ పులిగా అంచనాకు వచ్చారు. ఎద్దుపై దాడిచేసిన పులి పాదముద్రలను బట్టి 4 సంవత్సరాలకు పైగా ఉన్నట్లు గుర్తించిన అటవీశాఖ అధికారులు పులి తోడుకోసం వెతుకుతున్నట్లు అంచనాకు వచ్చారు. నవంబర్ నెల నుంచి ఏప్రిల్ వరకు పులుల ప్రత్యుత్పత్తి సమయం కావడంతో ఆడపులి కోసం చూస్తు జిల్లా అడవుల్లో పులి ప్రవేశించినట్లు సమాచారం. జిల్లాలో సంచరించిన పులి మహారాష్ట్ర తడోభా టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి వచ్చినట్లు సమాచారం. అక్కడ పులుల సంఖ్య అధికంగా ఉండటం వంటి కారణాలతో మగ పులులు ఇతర ప్రాంతాలకు వలస పోతుంటాయి. అందులో భాగంగానే తడోభా టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ మీదుగా బెల్లంపల్లి, చెన్నూర్ అటవీ ప్రాంతాల గుండా 250కిలోమీటర్లు నడిచి గోదావరి దాటి జిల్లాలో పులి ప్రవేశించినట్లు సమాచారం. గోరికొత్తపల్లి మండలం మీదుగా మగపులి ములుగు జిల్లాలోకి ప్రవేశించి తోడు వెతుకుతూనే ఉంది.

### ఆడపులి ముందే జిల్లాలో సంచరిస్తుందా.....?

మగపులులు ప్రత్యుత్పత్తి కోసం ఆడపులుల కోసం వెతుకుతూ ఉంటాయి. ఆ క్రమంలో ఆడపులి ప్రత్యేక గాండ్రింపు చేయడం, తన మూత్రంతో ఒక ప్రత్యేక రకమైన వాసనను చెట్లపై వదలడం ద్వారా సంపర్కంకు తను సిద్దమే అనే సంకేతాన్ని మగపులికి ఇస్తుంది. అయితే జిల్లాలో సంచరించిన మగ పులి కంటే ముందే ఆడపులి జిల్లాలో సంచరించిందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఆడపులి సంచరించిన మార్గంలోనే మగపులి జడలు పట్టుకొని వెలుతున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ వాదనలు బలం చేకుర్చేలా ములుగు జిల్లా సరిహద్దులో ఆడ పులి సంచరించినట్లు సమాచారం. ఇదే నిజం అయితే రెండు పులులు ఏకకాలంలో భూపాలపల్లి, ములుగు అడవులను ఆవాసాలుగా మార్చుకునే అవకాశం ఉంటుంది. ఇది ఇక్కడి జీవవైవిధ్యానికి ఎంతో పాటుపడుతుంది. మరి అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని పులులకు హానికలుగకుండా చూస్తారో లేక నిర్లక్ష్యంకు ఉండి పులులను వేటగాళ్లకు బలిచేస్తారో చూడాలి మరి.

# బెల్ట్‌షాప్ కావాలా..రూ.20 వేలు...

### గణపురం మండలంలో బెల్ట్‌షాప్‌లకు భలే గిరాకీ

### వాడవాడల్లో బెల్ట్‌షాప్‌లు...అధిక ధరలతో విక్రయాలు

**గణపురం(భూపాలపల్లి), డిసెంబర్ 31, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో బెల్ట్‌షాప్‌లకు భలే గిరాకీ ఉంది. బెల్ట్‌షాప్ పెట్టుకోవాలంటే రూ. 20 వేలు సిండికేట్‌కు అడ్వాన్స్ ఇస్తేనే మద్యం కొనుగోలు చేసుకునే అవకాశం ఉంది. అడ్వాన్స్ చెల్లించకుండా బెల్ట్‌షాప్‌కు మద్యం సరఫరా చేయటం లేదు. ప్రభుత్వం మాత్రం బెల్ట్‌షాప్‌ల విషయంలో కఠినంగా ఉన్నా, సిండికేట్ దారులు మాత్రం బెల్ట్‌షాప్‌లను ప్రోత్సహించటం జరుగుతోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని గణపురం మండలంలో మందు ప్రియులను సిండకేటుగాళ్లు నిండా ముంచుతున్నారు. నిభందనల ప్రకారం పనిచేయాల్సిన వైన్స్ సమయానికి కన్నా ముందుకు మూసి వేసి అట్టి సరుకులను బెల్ట్ షాపులకు తరలించిఅధిక ధరలకు విక్రయాలు చేస్తున్నారు. బెల్ట్ షాపులలో మద్యం ధరలు పెంచి అమ్మకాలు చేస్తున్నా సంబందిత శాఖ మాత్రం ప్రేక్షకపాత్ర పోషిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వైన్స్‌లో మాత్రం ఎంఆర్‌పి ధరలకు విక్రయిస్తున్నట్లు మాయలు చేస్తూ బెల్ట్‌లో మాత్రం అధిక ధరలకు అమ్ముతూ సోమ్ము చేసుకుంటున్నారు. అంతే కాకుండా వైన్స్‌లో విక్రయించటం వలన పెద్దగా లాభం రావటం లేదనే సాకుతో మద్యం వ్యాపారులు సిండికేట్‌గా మారి బెల్ట్ షాపులకు మద్యంను అమ్మి సొమ్ము చేసుకుంటుండగా, బెల్ట్ షాపు వారు సైతం వారు కొనుగోలు చేసిన ధరకు అదనంగా అమ్మకాలు చేస్తూ మద్యం ప్రియుల జేబులకు చిల్లుపెడుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలం పరిధిలో నాలుగు వైన్స్‌కు టెండర్‌లు వేయగా గణపురంలో రెండు, చెల్పూర్, మంజూర్‌నగర్ సమీపంలో ఒక్కొక్కటి చోప్పున వైన్స్ నడుస్తున్నాయి. కాగా గణపురంలో డిసెంబర్ నుండి టెండర్ దక్కించుకున్న వైన్స్ యజమాని ఒకరు చక్రం తిప్పి నాలుగు దుకాణాలను సిండికేట్‌గా మార్చి దందాను కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ సిండికేట్, బెల్ట్ షాపుల విక్రయాలపై మద్యం ప్రియులు కన్నేర్ర చేస్తున్నారు. పట్టణంలోని వైన్స్ షాపుల నుండి బెల్ట్ షాపులలో ఎంఆర్‌పి ధర కన్నా క్వార్టర్‌కు రూ. 20, బీర్లకు 20 నుండి 40 చొప్పున అమ్ముతున్నారు.

### విచ్చల విడిగా బెల్ట్‌షాప్‌లు....

భూపాలపల్లి జిల్లా పరిధిలోని గణపురం మండలంలో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే దర్శనమిస్తున్నాయి. కిరాణం, పాన్‌షాప్‌లు, ఇతర దుకాణాల్లో సైతం మద్యం విక్రయాలను అడ్డుఅదుపు లేకుండా చేస్తున్నారు. ఆసుపత్రులు, స్కూల్స్, ఆలయాలు అనే తేడా లేకుండా బెల్ట్‌షాపులు నడిపిస్తున్నారు. తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రేస్ ప్రభుత్వం బెల్ట్ షాపుల నిరోదకంకు చర్యలు తీసుకుంటుందని భావించినా అటు దిశగా ఎటువంటి చర్యలు లేకపోవటం మద్యం ప్రియులను మరింత ఆర్ధికంగా దోపిడికి గురవుతున్నారు. సిండికేట్ నుండి తీసుకున్న మద్యంను అధిక ధరలకు అమ్ముతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు.

### సిండికేట్ మద్యం కాకుంటే పట్టుకోవటమే..

సిండికేట్ మాయాజాలం మరింత విశ్వరూపం ప్రదర్శిస్తున్నది. సిండికేట్ పరిధిలో ఉన్న వైన్స్ నుండి కొనుగోలు చేసిన మద్యంకు ప్రత్యేకించి స్టిక్కర్లు వేస్తుండటంతో ఇతర ప్రాంతాల నుండి దిగుమతి చేసుకోవటం కష్టంగా మారింది. ఒక వేళ బెల్ట్ షాపుల వారు ఇతర ప్రాంతాల నుండి మద్యంను కొనుగోలు చేసి విక్రయాలు చేస్తు గుర్తించి మద్యంను లాక్కెళ్లటం జరుగుతుంది. ఇందుకోసం ప్రత్యేకంగా సిండికేట్ ప్రవేట్ సైన్యంను ఏర్పాటు చేసింది. స్టిక్కర్స్ లేని మద్యంను ఈ ప్రవేట్ సైన్యం గుర్తించి లాక్కుపోవటం గత కొంత కాలంగా జరుగుతున్నది. స్థానికంగా ఉన్న వైన్స్ నుండి మాత్రమే కొనుగోలు చేసిన మద్యంకు మాత్రమే సిండికేట్ వారు హామీని ఇస్తూ, ఇతర ప్రాంతాల నుండి తీసుకువచ్చే మద్యంను మాత్రంను అమ్మకుండా నిరోదించటం జరుగుతున్నది. ఇంతటితో ఆగని సిండికేట్ వారు బెల్ట్ షాపులకు మద్యంను అమ్మటం కోసం ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేసి రోజు వారి అమ్మకాలు చేస్తున్నారు.

## ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా ఆచార్య సురేష్‌లాల్



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 31 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ అర్ధశాస్త్ర విభాగాధిపతి పాలకమండలి సభ్యులు ఆచార్య సురేష్ లాల్ తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని వేల్స్ యూనివర్సిటీలో ఈనెల27 నుండి 29 వరకు జరిగిన ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ 108వ వార్షికోత్సవ సమావేశంలో జాతీయస్థాయిలో జాయింట్ సెక్రటరీగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఈ పదవి అలంకరించిన మొదటి వ్యక్తిగా ఆచార్య సురేష్‌లాల్ కావడం గర్వకారణమని అర్ధశాస్త్ర విభాగ అధ్యాపకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్య సురేష్ లాల్ మాట్లాడుతూ వందసంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన ఈ అసోసియేషన్ లో డాక్టర్ మన్మోహన్ సింగ్, ఆచార్యఅమర్త్య కుమార్‌సేన్, రంగరాజన్ వంటి ప్రముఖులు ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. వికసిక్ భారత్-2047 లక్ష్యాలను సాధించేందుకు ఆర్థిక వ్యవస్థలో పాలసీలను రూపొందించడానికి ఈ అసోసియేషన్ కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం అర్ధశాస్త్ర విభాగపు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు ఆచార్య సురేష్‌లాల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆచార్య మోహన్ రెడ్డి, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ రాజేష్, డాక్టర్ రమేష్, డాక్టర్ హరిశంకర్, బోధనేతర సిబ్బంది కొమరమ్మ, విజయ్, పాల్గొన్నారు.

## అంతర్ కళాశాల పోటీల్లో వాగ్దేవి డిగ్రీకళాశాల విన్నర్‌అప్



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 31 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు వరంగల్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా మైదానంలో అంతర్ కళాశాల క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 11కళాశాలల జట్లు పాల్గొనగా, వాగ్దేవి డిగ్రీ కళాశాల జట్టు విజేతగా అప్‌గా నిలిచి ప్రశంసలు అందుకుంది. ఫైనల్‌లో కాకతీయ విశ్వవిద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం జట్టు రన్నర్స్‌గా నిలిచింది. పోటీల ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, విజయాన్ని సాధించాలంటే నిరంతర సాధన, క్రమశిక్షణ అవసరమన్నారు. క్రీడలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, జట్టు భావన, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, కేయూ క్రీడా విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకయ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ నారాయణ, ఫిజికల్ డైరెక్టర్ సోమన్న, ఉదయభాను పాల్గొని క్రీడలను సానుకూల దృక్పథంతో తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే క్రీడా విభాగం అధ్యాపకులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేద్దాం

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 31 ప్రభాతవార్త :**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ విశ్వవిద్యాలయం శాఖ ఆధ్వర్యంలో కేయూ పరిపాలన భవనం ముందు ఏబీవీపీ రాష్ట్ర మహాసభల గోడ పత్రికల ఆవిష్కరణకు పూర్వ రాష్ట్ర కార్యదర్శి, ప్రస్తుత స్టేట్‌వర్కింగ్ కమిటీ మెంబర్ అంబాల కిరణ్ హాజరై ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జనవరి 3,4,5 తేదీల్లో శంషాబాద్ లో జరిగేటువంటి ఎబివిపి రాష్ట్ర మహాసభలకు విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సింది కోరారు. ఈ మహాసభలలో విద్యారంగ స్థితి, రాష్ట్ర స్థితి, యూనివర్సిటీల స్థితి, జాబ్ కాలెండర్ అనే అంశాలపై తీర్మానాలు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. అనంతరం తీర్మానాలు ఆమోదం పరిచి, ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థి పరిషత్ రాబోవు




కార్యక్రమాల రూపకల్పన జరుతుందని, విద్యావ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వడానికి విద్యార్థులు పాల్గొని ఈమహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు హరికృష్ణ, సెక్రటరీ జ్ఞానేశ్వర్, అఖిల్, రాజు, సాయి, రజినీకాంత్, శివరాజ్, మాధవ్, వీక్షితా, భరత్, మధు తదితరులు పాల్గొన్నారు.

## హాకీలో మెరిసిన మండల క్రీడాకారిణి

**రఘునాథపల్లి, డిసెంబరు 31 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలకేంద్రానికి చెందిన కె.రిషిత సనత్‌నగర్‌లోని టీజీఎంఆర్ఎస్ జి-1 జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతుంది. ఈసందర్భంగా కే.రిషిత అండర్-19 ఎస్జీఎఫ్ హాకీ రాష్ట్రస్థాయి పోటీల్లో తృతీయస్థానం సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్‌లోని విక్టోరియా మెమోరియల్ హోం రెసిడెన్షియల్ స్కూల్ వేదికగా రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. జాతీయహాకీ పోటీలు గ్వాలియర్‌లో జరగనున్నాయి. ఈ ఘనతపై కళాశాల అధ్యాపకులు, సహ విద్యార్థులు రిషితను అభినందించారు.

## వాణి హైస్కూల్‌లో ఘనంగా నూతనసంవత్సర వేడుకలు




**బచ్చన్నపేట, డిసెంబరు 31 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని వాణి హైస్కూల్ విద్యార్థులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అందరూకలిసి భారీకేకు కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈసందర్భంగా ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుమలత మాట్లాడుతూ గత సంవత్సరంలో ఏర్పడిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఏవైనా పొరపాట్లు ఉన్నచో సరిదిద్దుకొని ఈ సంవత్సరం అలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చదువులో ఇంకా ముందుకు వెళ్ళేలా కృషి చేయాలని విద్యార్థులు ప్రతి సంవత్సరం ఉన్నత స్థితికి వెళ్లేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎం శ్వేత, స్వాతి, హైమావతి, మోనిక, శ్రీనివాస్, షారూక్, బాబు, వాణి, శశికళ, స్వప్న, పద్మ, రజిత, అనూష, రోజా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఐక్యమత్యంతోనే గ్రామాల అభివృద్ధి



**దుగ్గొండి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

ప్రజల ఐక్యమత్యంతో గ్రామాల అభివృద్ధి జరుగుతుందని డిప్యూటీ తాసిల్దార్ ఉమారాణి అన్నారు. మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం పై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళితవాడలో మౌలిక వసతులు సదుపాయాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉత్తరేణి భాగ్యలక్ష్మి, రాజబాబు, ఆర్ఐ రాంబాబు, ఏటీఎం రాజ్ కుమార్, రమేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## వృద్ధ దంపతులు ఆత్మహత్య.. - విషాదంలో చిన్నరామచర్ల గ్రామం

**బచ్చన్నపేట, డిసెంబరు 31 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలం చిన్నరామచర్ల గ్రామంలో హృదయ విదారక ఘటన వెలుగులోకి వచ్చింది. అనారోగ్యంతో బాధపడుతున్న భార్యభర్తలు ఇరువురు బుధవారం పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నారు. బచ్చన్నపేట మండలంలోని చిన్నరామచర్ల గ్రామానికి చెందిన దంపతులు రాంరెడ్డి-లక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు చికిత్సలు చేయించుకున్నప్పటికీ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడలేదు. దీంతో తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఈ తరుణంలో వారికి ఏమి చేయాలో తోచక అర్థరాత్రి ఇద్దరూ కలిసి పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. సమాచారం అందుకున్న సిఐ అబ్బయ్య, బచ్చన్నపేట ఎస్ఐ హమిద్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్రవిషాద ఛాయలు అలుముకున్నాయి.

## సకాలంలో నట్టలమందులు వేయించాలి



**నర్మెట, డిసెంబరు 31 ప్రభాతవార్త :**

జీవాలకు సకాలంలో నట్టల నివారణ మందులు వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ కోర్ర జితేందర్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరం నర్మెట సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్, ఉపసర్పంచ్ కొలేపాక స్వామి గొర్రెల మేకలకు నట్టల నివారణ మందులు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ నట్టలతో జీవాలకు ఉత్పాదక శక్తి తగ్గుతుందని అనారోగ్య సమస్యలు ఏర్పాటు అవుతాయన్నారు. గొర్రెలు, మేకలకు సకాలంలో నట్టలనివారణ మందులు వేయించి ఆరోగ్యంగా ఉండే విధంగా గొర్రెలమేకల పెంపకం దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఏసర్ల అంజయ్య, సిరిగిరి నరసయ్య, బుస అంజయ్య, గొర్రెల మేకల పెంపకం దారులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి



**తరిగొప్పుల, డిసెంబరు 31 ప్రభాతవార్త :**

గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శశాంక్ రెడ్డి అన్నారు. తరిగొప్పుల మండల కేంద్రంలో నట్టలనివారణ కోసం బుధవారం సర్పంచ్ అర్జుల జ్యోతిరెడ్డితో కలిసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిలివేరు మహేందర్, పంచాయతీ కార్యదర్శి భాగ్య లక్ష్మి, గోపాలమిత్ర నాగరాజు, వార్డు సభ్యులు రాజేష్ నాయక్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

# దుద్దిళ్ల కుటుంబంపై విమర్శలు చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారు

**-రాజకీయ భిక్ష పెట్టిన దుద్దిళ్ల కుటుంబంపై పుట్ట మధు అక్కసు...**

**-కాటారంలో పుట్ట మధును హెచ్చరించిన కాంగ్రెస్ నాయకులు**

కాటారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

పుట్ట మధు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిన హత్యలకు పూర్తి బాధ్యుడని, హత్య రాజకీయాలు నడిపే పుట్ట మధు శ్రీధర్‌బాబుని కానీ శ్రీనుబాబుని గాని విమర్శించే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. దివంగత నేత శ్రీపాదరావు కాలహాయం నుండి నేటి వరకు మంథని నియోజకవర్గంలో శ్రీపాద రావు కుటుంబ సహాయం అందని ఇల్లు అంటూ లేదన్నారు. మీ కాలహాయంలో జరిగిన హత్య కేసులలో మీ పేరు ప్రముఖంగా వినిపించిందని, అందుకు మీరు ఇప్పుడు బాధ్యుడవైతున్నావని, చట్టం ముందు నిలబడుతున్నావని, మతిభ్రమించి మాట్లాడుతున్నావని అన్నారు. పుట్ట మధు వాళకం చూస్తుంటే మంథని మధుకర్ కేసులో సైతం నీవు దోషిగా నిలబడతావని, భయంతో పిచ్చి పట్టినట్లు మొరుగుతున్నావన్నారు. మీ తాటాకు చప్పుళ్లకు ఇక్కడ ఎవరు భయపడరని, రాబోయే కాలంలో పోలీసులు ఎక్కడ నిన్ను అరెస్టు చేస్తారని



భయపడి శ్రీధర్‌బాబు పైన, వారి కుటుంబం పైన వ్యక్తిగత నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నావని అన్నారు. నిన్ను నువ్వు కాపాడుకోవడానికి నువ్వు వాడుతున్న కుట్రపూరిత రాజకీయాలను ఇకనైనా ఆపాలని, లేకుంటే మంథని నియోజక ప్రజల చేతిలో తీవ్రంగా అవమానపడి ఛీత్కరించబడతావన్నారు. ఇప్పటికే మీ పైన నీ ప్రక్కన ఉన్న నాయకుల పైన మంథని సమాజం ఛీత్కార ధోరణితో చూస్తుందని అన్నారు. నీవు అధికారాన్ని అనుభవించిన పది సంవత్సరాలు వెనుకబడిన కులాలకు గాని తరగతులకు గాని ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు. సమాజంలో అశాంతి నెలకొల్పి తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని కుట్రలు పన్నుతున్నావన్నారు. పుట్ట మధుకు రాజకీయ భిక్ష పెట్టింది శ్రీపాద రావు కుటుంబం అని నేడు ఆ కుటుంబం పైనే తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టిన చందంగా వ్యవహరించడంనిజంగా సిగ్గుచేటన్నారు. ఏమీ లేని వానికి రాజ గృహాలు, ఫామ్ హౌస్‌లు, కంపెనీలు, వ్యాపారాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఇట్టి విషయం ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందన్నారు. నీ కూతురు వివాహానికి 25 కోట్ల రూపాయలు ఎలా వచ్చాయని ప్రశ్నిస్తున్నామని అన్నారు. నీ ద్వారా ఏ ఒక్క బీసీ నాయకుడైన ఎదిగినా? శ్రీధర్ బాబు ద్వారా ఎదిగిన బీసీ నాయకులను వందకు పైగా చూపిస్తామన్నారు. ఇకనైనా పద్ధతి మార్చుకొని బుద్ధిగా ఉండాలని, లేదంటే నీ లాగానే నీ వ్యక్తిగత కుటుంబ జీవిత రహస్యాలు అన్నీ కూడా ఒక్కటొక్కటిగా బయటపెడతామని హెచ్చరిస్తున్నామని అన్నారు. సమావేశంలో జిల్లా గ్రంధాల సంస్థ ఛైర్మన్ కోట రాజబాపు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, సర్పంచ్‌ల ఫోరం కాటారం మండల అధ్యక్షులు అజ్మీర కిషన్ నాయక్, చిదినేపల్లి సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి, కొటెటన ప్రభాకర్, పసుల మొగిలి, మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, బొడ్డు మల్లయ్య, చిలువేరు రూపేష్, కుంభం రమేష్ రెడ్డి, గడవేన దేవేందర్ యాదవ్, అంగజాల అశోక్, ఆత్మకూరి కుమార్ యాదవ్, కొర్ర శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చీమల సందీప్, భూపెల్లి రాజు, కడారి విక్రమ్, జాడి రాజేష్, మంత్రి నరేష్, బీరెల్లి మహేష్ తదితరులు ఉన్నారు.

## చిదినేపల్లిలో ఉత్సాహంగా ఉపాధి హామీ పనులు ప్రారంభం

**-పనులను ప్రారంభించిన సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి**

కాటారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త



కాటారం మండలంలోని చిదినేపల్లి గ్రామంలో ఉత్సాహంగా ఉపాధి హామీ పనులను చిదినేపల్లి సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి నేతృత్వంలో ఉప సర్పంచ్ కోరాల రాజయ్య, పంచాయతీ కార్యదర్శి దేవేందర్ ఆధ్వర్యంలో కార్యక్రమంను నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బౌతు ప్రభాకర్, నగరపు రజనీకాంత్, బౌతు అరుణ, కాయిరి పోచమ్మ, కాయిరి బాలక్క, సోదారి రజితలతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెడల్స్ సాధించిన ట్రైబల్ గురుకుల విద్యార్థులు

**-అభినందించిన గురుకుల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి**

కాటారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలో గిరిజన గురుకుల బాలుర క్రీడాకారులు వివిధ రంగాలలో ప్రతిభ చాటినట్లు కళశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి బుధవారం తెలిపారు. హ్యాండ్‌బాల్‌లో రాష్ట్ర స్థాయిలో గోల్డ్‌మెడల్ పి.రమేష్, బి.సంతోష్, డి.శశిధర్‌లు జిల్లా స్థాయి క్రాస్ కంట్రీలో ఐ.అఖిల్ సిల్వర్ మెడల్, రాష్ట్ర స్థాయి మిమిక్రీలో బి.భాస్కర్ బెస్ట్ అవార్డు, జిల్లా స్థాయిలో మాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో డి.సందీప్ బ్రాంజ్ మెడల్‌లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రంలో కాటారం ట్రైబల్ వేల్ఫేర్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి తెలిపారు. దీంతో ప్రిన్సిపాల్ మాధవితో పాటు వైస్ ప్రిన్సిపాల్ ఎం.వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ డి.బలరాములు, డిప్యూటీ వార్డెన్ రాజబాబు, గణిత ఉపాధ్యాయుడు జి.నరేష్, పీడి కుడిమేత మహేందర్, పీఈటీ మంతెన శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్, ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన సర్పంచ్ కొండగొర్ల బాపు

మహాముత్తారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త



రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన పోరిక కమల, కోనంపేట గ్రామానికి చెందిన చిడం రామయ్యలు ఇటీవల మృతి చెందగ వారి కుటుంబ సభ్యులను వేరు వేరుగా పరామర్శించి, తల 25 కిలోల బియ్యం బస్తాను మహాముత్తారం సర్పంచ్ కొండగొర్ల బాపు అందజేశారు. ఉప సర్పంచ్ రామినేని పూజిత కృష్ణంరాజు, మహాముత్తారం టౌన్ యూత్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, సీనియర్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, జాడి బాపు, మహాముత్తారం గ్రామ యూత్ అధ్యక్షుడు మాడెం ప్రసాద్, వార్డు మెంబర్లు జనగాం పెద్ద రాజయ్య, కొండ నితిన్, యూత్ నాయకులు మార్పాక రాజేంద్రప్రసాద్, మంతెన వెంకటేష్, కొండ సుమన్, కొండా సుమన్, జాడి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## కుల మత భేదాలను నిర్మూలించాలి

**-పౌర హక్కుల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి**

**-మద్దులపల్లి సర్పంచ్ వేల్పుల సరిత**

మహదేవపూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామ పంచాయతీలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ఐ రఘు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో ప్రతి పౌరుడికి సమానమైన హక్కులు రాజ్యాంగం కల్పించిందని, చట్టాలు అందరికీ సమానమని వారు అన్నారు. అనంతరం సర్పంచ్ సరిత మాట్లాడుతూ..సమాజంలో కుల మత వర్గ భేదాలను నిర్మూలించే దిశగా ప్రయత్నం చేయాలని చట్టం అందరికీ సమానమేనని ప్రజలకు తెలియచేయాలని వారు కోరారు. అనంతరం గ్రామసభ నిర్వహించి గ్రామంలోని పలు సమస్యలను ప్రజల ద్వారా అడిగి తెలుసుకున్నారు. మద్దులపల్లి గ్రామం నుండి మల్లన్న ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మించాలని పలువురు గ్రామస్తులు కోరారు. గ్రామంలో శానిటేషన్, పారిశుద్ధ్య లోపాలు లేకుండా చూడాలని సర్పంచ్‌ని కోరారు. ఉపసర్పంచ్ లచ్చన్న, కార్యదర్శి స్వాతి, గ్రామ పాలనాధికారి రఘుపతి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంటరానితనం లేని సమాజమే లక్ష్యం

**-సామాజిక సమానత్వంతోనే సమసమాజ స్థాపన**

**-భూపాలపల్లి ఇంచార్జ్ గిర్దావర్ రాజు**

**-సిఆర్ నగర్ కాలనీల ఘనంగా పౌరహక్కుల దినోత్సవం**

భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త

పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి తహశీల్దార్ ఆదేశాల మేరకు భూపాలపల్లి పట్టణంలో సిఆర్ నగర్ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఇంచార్జి గిర్దవారు రాజు పాల్గొని మాట్లాడారు. ప్రజలకు సామాజిక సమానత్వం అంటరానితనంపై అవగాహన కల్పించడమే ఈ పౌరహక్కుల దినోత్సవ ఉద్దేశ్యం అని అన్నారు. కుల వివక్ష చూపడాన్ని నిర్మూలించడం అందరి బాధ్యత అని, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను పారద్రోలి, సమసమాజ స్థాపనకు ప్రతి పౌరుడు కృషి చేయాలి అని అన్నారు. ఈ సమావేశంలో పోలీసు అధికారులు, జీపీఓలు దూలం కిరణ్, బండి శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మొండిగూడెంలో తీరిన తాగునీటి కష్టాలు

**-వెనువెంటనే స్పందించిన సర్పంచ్ పద్మ-రాము**

**-సర్పంచ్, వార్డు మెంబర్‌కు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు**

కాటారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

కాటారం మండలం దామెరకుంట గ్రామంలోని



మొండిగూడెంలో బోరు మోటర్ చెడిపోయి త్రాగునీటి సమస్యతో గత కొన్ని రోజులుగా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంపై వార్డ్ మెంబర్ గోనె రాజశేఖర్‌కు కాలనీవాసులు విన్నవించుకున్నారు. ఇట్టి విషయాన్ని వార్డు సభ్యుడు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి కొత్త మోటర్‌ను బిగించి కాలనీ వాసులకు నీటిని అందించారు. కొత్త మోటర్ బిగించినందుకు కాలనీవాసులు, సర్పంచ్ కోడిపెల్లి పద్మ- రాము, వార్డ్ మెంబర్ రాజశేఖర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడిపెల్లి పద్మ-రాము, ఉప సర్పంచ్ ముద్దం బాపు యాదవ్, కార్యదర్శి గంగాధర్, వార్డ్ మెంబర్‌లు గోనె రాజశేఖర్, ప్రవీణ్, సందీప్, కారోబార్ దాము తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు

నర్సంపేట,డిసెంబర్ 31, ప్రభాతవార్త

నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని నర్సంపేట సెక్టార్ సూపర్వైజర్ రమ నేతృత్వంలో అంగన్వాడీ టీచర్స్ నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు సిడిపిఓ మధురిమ హాజరై మాట్లాడుతూ 2025 వ సంవత్సరంలో అంగన్వాడి సేవలు అన్ని ఆన్లైన్ అయినప్పటికీ సమర్థవంతంగా పని చేశారని 2026 లో కూడా పోషకాహార ప్రాధాన్యతను పెంపొందించడంలో, పూర్వ ప్రాథమిక విద్యను సమర్థవంతంగా నిర్వహించడంలో మరింత ముందుండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు మరింత చేరువలో సేవలు అందిస్తూ నూతన ఉత్సాహంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోషన్ అభియాన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీలత, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి బత్తిని శిరీష, మండల అధ్యక్షురాలు రమాదేవి, సెక్టార్ లీడర్స్ సుగుణ,ధనలక్ష్మి అంగన్వాడీ టీచర్స్ ఉమాదేవి, సరోజన, గౌసియా, వాణి, సునీత, సబిత,పద్మ, కొమురమ్మ, సంధ్య,హైమావతి, సరస్వతి, రాజేశ్వరి, సుజాత పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

## -సర్పంచి దాసరి రమేష్

ఖానాపురం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా నెలకొన్న విద్యుత్ సమస్యలను గుర్తించిన పనులను వెంటనే పరిష్కరించాలని ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ మండల విద్యుత్ శాఖ ఏఈ మంగమ్మని కోరారు. బుధవారం నాడు విద్యుత్ శాఖ అధికారులు,ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి... కొన్ని రోజుల క్రితం వార్డు సభ్యులతో కలిసి గుర్తించిన విరిగిన స్తంభాలు, అదనపు పోల్స్, కొన్ని చోట్ల విద్యుత్ సమస్యలను మండల విద్యుత్ ఏఈకి చూపిస్తూ పరిష్కరించాలని కోరారు. అనంతరం గ్రామంలోని పోచమ్మ గుడికి వెళ్లే మార్గంలో ప్రమాదకర పరిస్థితిలో ఉన్న విద్యుత్ వైర్లకు అదనపు స్తంభాలు వేసి ప్రాణనష్టం జరగకుండా చూడాలని తెలిపారు. ముస్లింల ఖబరిస్తాన్, పోచమ్మ గుడి వరకు విద్యుత్ లైన్ ఏర్పాటు చేసి వీధిలైట్లు ఏర్పాటు చేయడం వల్ల పోచమ్మ తల్లి భక్తులకు, ముస్లిం సోదరులకు రెండు వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు.టేకుల తండా నుండి పోలీస్ స్టేషన్ వరకు విద్యుత్ లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో చీకటి వాతావరణం ఉన్న విషయాన్ని గుర్తించి జుగా వర్క్ కింద విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీ నుండి వీధిలైట్లు ఏర్పాటుచేసి కొత్తూరు ఎక్స్ రోడ్డుకు రాత్రి వేళల్లో చీకట్లు లేకుండా చేయడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. గ్రామంలో ప్రమాదపు అంచుల్లో ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించి, నూతనంగా 80 స్తంభాలను వెంటనే వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వార్డు సభ్యులు ఎండి అజహార్, పార్టీ నాయకులు తోటకూరి కిషన్,గుగులోతు నరేష్, తోట్ల సాంబయ్య,సాయి,నరేష్ పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి పరామర్శ



దుగ్గొండి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన బోనగాని పుల్లయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం మృతుడి కుటుంబాన్ని కుమారులు రవీందర్ గౌడ్, మొగలిగొడ్లను జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఎలా మృతి చెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. బిసి సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు దేగల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకన్న గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి కురిమిళ్ళ రమేష్, నాయకులు మారపాక రమేష్, గోపగాని రాజు, గుంటుక రాజ్ కుమార్, రావర్తి రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలంటూ ఎంపీడీవోకు ఫిర్యాదు

చెన్నారావుపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని కోనాపురం ఉమ్మడి గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ జంపాల రాజయ్య పై చర్యలు తీసుకోవాలంటూ కాల్ నాయక్ తండ గ్రామ సర్పంచ్ లావుడియా తిరుపతి ఎంపీడీవో కు బుధవారం ఫిర్యాదు చేశారు. సర్పంచ్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో తీసుకున్న నిర్ణయం మేరకు ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలకు సిఫారసు చేయడం జరిగిందని సర్పంచ్ పేర్కొన్నారు. తండా, గ్రామంలోని ఉపాధి హామీ పనులు, నర్సరీ పనులు నేటికి పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. పలుమార్లు చెప్పిన ఎలాంటి స్పందన లభించలేదన్నారు. గ్రామానికి వచ్చిన సందర్భాలు కూడా లేవన్నారు. దీనిపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# బాధితున్ని పరామర్శించిన మాజీ ఎంపిపి



నెక్కొండ, డిసెంబర్ 31, ప్రభాతవార్త

నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన మదార్ షరీఫా దంపతుల కుమారుడు సోహెల్ ఇటీవల వస్రాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం వరంగల్‌లోని గార్డెన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సోహెల్‌ను నెక్కొండ మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సోహెల్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. సోహెల్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఆయన వెంట దుబ్బా నాగరాజు, పాషా, అభి ఉన్నారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

ఖానాపురం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని పలు బాధిత కుటుంబాలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుదవారం పరామర్శించారు. ఖానాపురం గ్రామ పార్టీఅధ్యక్షుడు యెద్ల బిక్షమ్ రెడ్డి తండ్రి యెద్ల నర్సిరెడ్డి మృతిచెందగా వారి చిత్రపటానికి పూలమాలవేసి వారికుటుంబాన్ని పరామర్శించారు. వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు,ఖానాపూర్ గ్రామ 4వ వార్డు సభ్యుడు శాఖమూరి ముఖేష్ చౌదరి తండ్రి రిటైర్డ్ ఉపాధ్యాయులు శాఖమూరి చిన్న వీరయ్య మృతిచెందగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.బుధరావుపేట గ్రామానికి చెందిన నారగాని సమ్మక్క మృతిచెందగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు.బుధరావుపేట కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పరిటాల రామారావు /నాగేశ్వరరావు తల్లి పరిటాల రత్నమ్మ కొద్దిసేపటి క్రితం మృతిచెందగా పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన బిజెపి నాయకులు

నల్లబెల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని బిజెపి నాయకులు బుధవారం కరీంనగర్ పట్టణంలోని మర్యాదపూర్వకంగా కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ రాబోయే ఆంగ్ల సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండడంతోపాటు రైతన్నలు సమృద్ధిగా పంటలు పండించి ఆర్థికంగా ఎదగాలని మహాలక్ష్మి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. వరంగల్ జిల్లా సీనియర్ బిజెపి నాయకుడు తడక అశోక్ గౌడ్. నర్సంపేట మండలం గురజాల బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షుడు కక్కర్ల. రవి. కిసాన్ మోర్చా నల్లబెల్లి మండల మాజీ ఉపాధ్యక్షుడు గొల్లపల్లి గ్రామానికి చెందిన నానబోయిన రాజన్న తదితరులు కలిసి మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నీటి ఎద్దడిని నివారించడమే లక్ష్యం



నల్లబెల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

గ్రామంలో మౌలిక వసతుల కల్పనే కాకుండా రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడిని నివారించి ప్రజలకు నీరు అందించడమే లక్ష్యమని రంగాపూర్ సర్పంచ్ ఒరుగంటి మాధురి రాజు పేర్కొన్నారు. గత ఆరు నెలల క్రితం గ్రామ ప్రజలకు కొళాయి నీటిని అందించే బోరు మోటర్ పూర్తిగా కాలిపోవడంతో కుళాయి నీటి కోసం గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.ఈ సమస్యను గమనించిన ఇటీవల నూతనంగా గెలిచిన స్థానిక సర్పంచ్ మాధురి రాజు మంగళవారం కొత్త బోరు మోటర్ ను తెప్పించి వెంటనే బిగించి నీటి ఎద్దడిని నివారించేందుకు చర్యలు చేపట్టారు. కుళాయి నీటి సమస్య పరిష్కరించడంతో గ్రామస్తులు సర్పంచ్ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జోగు ప్రభాకర్ పాలపిందల శిరీష చిరంజీవి పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మనుగడలలో లేని నల్లాల బావికి మునగడ



నల్లబెల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

గత కొన్ని నెలలుగా మండలంలోని నారక్కపేట గ్రామంలోని లచ్చిరెడ్డి కుంట సమీపంలో ఉన్న నల్లాల బావి మొనగాడలో లేకపోవడంతో గ్రామస్తులు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ సమస్యను గమనించిన స్థానిక నారక్కపేట నూతన సర్పంచ్ దండెం.సంపత్. ఉప సర్పంచ్ సూరబోయిన రాంబాబు. వెంటనే నల్లాల బావిని మనగడంలోకి తీసుకురావడంతో గ్రామస్తులు వారిని అభినందించారు. సర్పంచ్ సంపత్ నల్లాల మోటారు ను ఆన్ చేసి గ్రామస్తులకు మంచినీటిని అందజేశారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి బాలరాజు సిబ్బంది తదితరులు ఉన్నారు.



# నార్లపూర్ లో నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభం

**మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర దృష్ట్యా కీలక ముందడుగు. మంత్రి సీతక్క.**





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం నందు నూతనంగా నిర్మించిన నార్లపూర్ పోలీస్ స్టేషన్‌ను బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి ఘనంగా ప్రారంభించారు.శాంతిభద్రతల పరిరక్షణకు పెద్దపీట.మంత్రి సీతక్క మాట్లాడుతూ నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభం మేడారం మహా జాతర దృష్ట్యా ఎల్లప్పుడూ ప్రజలకు భక్తులకు గుత్తికొయా గిరిజన ప్రజలకు అందుబాటులో ఉంటూ,శాంతి భద్రతల పరిరక్షణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.జాతర సమయంలో లక్షలాది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో ప్రజల భద్రత,ట్రాఫిక్ నియంత్రణ,వేగవంతమైన పోలీస్ సేవల అందించడంలో ఈ స్టేషన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నూతన స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్లు,ఇది ప్రజలకు మరింత చేరువైన,సమర్థవంతమైన సేవలకు నాంది పలుకుతుందని అన్నారు. నార్లాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓగా అచ్చ.కమలాకర్ నియామకం.పోలీస్ స్టేషన్ లో స్టేషన్ హౌస్ అధికారి ఎస్ఐ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ స్థాయిలలో సుమారుగా 30 మంది పనిచేయనున్నారని, నార్లాపూర్ పోలీస్ స్టేషన్ హౌస్ అధికారిగా ఎస్ ఐ ఏ. కమలాకర్ విధులు నిర్వహించనున్నారని, పస్రా పరిధిలో ఈ స్టేషన్ పనిచేస్తుందని పస్రా సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా దయాకర్ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు.అనంతరం మంత్రి సీతక్క, కలెక్టర్, ఎస్ పి లతో కలిసి మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఓఎస్డీ శివం ఉపాధ్యాయ, ఏఎస్పీ ఏటూరునాగారం మనన్ బట్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, స్థానిక సర్పంచ్ పిరిల భారతీ వెంకన్న, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రభీ కి సరిపడా యూరియా నిల్వలు

**వి.సురేష్ కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి, ములుగు జిల్లా.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** జిల్లాలో ప్రస్తుత రబీ సీజన్ లో పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎవరూ ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి వి.సురేష్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా ఎరువుల పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అన్ని సహకార సంఘాలలో,ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా సహా ఇతర ఎరువులు అందుబాటులో ఉంచామని, పంట సాగు చేస్తున్న ప్రతి రైతుకు అందేవిధంగా పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం ములుగు మండలంలో 137 మెట్రిక్ టన్నులు, మల్లంపల్లి మండలంలో 68 మెట్రిక్ టన్నులు, వెంకటాపూర్ మండలంలో 107 మెట్రిక్ టన్నులు, గోవిందరావుపేట్ మండలంలో 40 మెట్రిక్ టన్నులు,మంగపేట మండలంలో 214 మెట్రిక్ టన్నులు, తాడ్వాయి మండలంలో 29 మెట్రిక్ టన్నులు, ఏటూరునాగారం మండలంలో 46 మెట్రిక్ టన్నులు, వాజేడు మండలంలో 22 మెట్రిక్ టన్నులు, వెంకటాపురం మండలంలో 126 మెట్రిక్ టన్నులు, కన్నాయిగూడెం మండలంలో 22 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. యురియాతో పాటు కాంప్లెక్స్ ఎరువు డీ.ఏ.పీ ,ఎం.ఓ.పీ ఎరువులు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎరువుల పంపిణీ కేంద్రాలలో ప్రతీ చోట కౌంటర్లను నెలకొల్పి రైతులు వచ్చిన వెంటనే వారికి ఎరువులు అందించేలా చర్యలు తీసుకుంటున్నాము.ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లాలో ఎక్కడ కూడా యూరియా, ఇతర ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తుగానే జిల్లా అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు తెప్పిస్తున్నామని అన్నారు. కోరిన వెంటనే ప్రభుత్వం రైతుల అవసరాలకు అనుగుణంగా పూర్తి స్థాయిలో యూరియా నిల్వలను జిల్లాకు కేటాయిస్తోందన్నారు. యూరియా ఎరువుల పంపిణీ ప్రక్రియను ప్రతిరోజూ పర్యవేక్షించడం జరుగుతోందని, పంపిణీలో లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీగా వ్యవహరిస్తున్నాము. పంట సాగు చేసే ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా వారి అవసరాలకు సరిపడా యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అయితే ఒకేసారి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో అవసరానికి సరిపడా మాత్రమే వినియోగించాలని రైతులను కోరారు. ఎవరైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం, దారి మళ్ళించడం వంటి అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, యూరియా పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు,సిబ్బందిపైనా చర్యలు తప్పవని ఈ సందర్భంగా ములుగు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి. సురేష్ కుమార్ తెలిపారు.

# గట్టమ్మ ఆలయం వద్ద నూతన పార్కింగ్ ఏర్పాటు

**ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు.**

**గట్టమ్మ దేవాలయం దర్శనం చేసుకున్న మంత్రి సీతక్క.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** జిల్లా సమీపంలోని గట్టమ్మ గుట్ట వద్ద నిర్మించనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేదతీరే అవకాశం ఉందని, తల్లికి తలవంచందే భక్తులు ముందు కదలరని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను, ఆర్టీసీ బస్సులు, ప్రయివేట్ వాహనాల పార్కింగ్ స్థలాలను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్,డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్ లతో కలిసి పరిశీలించారు.గట్టమ్మ తల్లి ఆలయం వద్ద మెరుగైన సౌకర్యాలకు కృషి.మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే భక్తులు,పర్యాటకులు ముందుగా గట్టమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరమే ముందు సాగుతారని,జాతీయ రహదారి ఆనుకొని ఉన్న గట్టమ్మ తల్లి ఆలయం వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని,నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పార్కింగ్ నుంచి ఆలయ మార్గం వరకు ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల సాఫీగా రాకపోకలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.పార్కింగ్ ప్రాంతంలో వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్పష్టమైన రేడియం స్టిక్కర్లు, దిశానిర్దేశక సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని,రాత్రి సమయంలో కూడా స్పష్టంగా కనిపించేలా సూచికలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్,ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి,ఆర్ అండ్ బి శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# ట్రాఫిక్ కష్టాల నివారణకు ప్రణాళిక

**జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపిఎస్.**

**గట్టమ్మ ఆలయం వద్ద నూతన పార్కింగ్ ఏర్పాటు.**

**భక్తుల సౌకర్యమే మా మొదటి ప్రాముఖ్యత.**

**నూతన ప్రణాళికలతో నూతన ఉత్సాహంతో పని చేస్తున్న ములుగు పోలీస్.**





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారం మహాజాతర సందర్భంగా భక్తులకు సౌకర్యవంతమైన పార్కింగ్ ఏర్పాట్ల కోసం ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకాన్, డీఎఫ్ఓ కిషన్ జాదవ్ తో కలిసి గట్టమ్మ ఆలయం పరిసర ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్‌కు అనువైన ప్రాంతాన్ని ఎంచుకొని చదును చేయించారు.బుధవారం చదును చేసిన ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ ప్రాంతాన్ని జాతర సమయంలో వేల సంఖ్యలో వచ్చే ప్రభుత్వ,ప్రైవేట్ వాహనాల పార్కింగ్‌కు ఉపయో గించేందుకు, సుమారు 10 ఎకరాల మేర ప్రాంతాన్ని అనుకూలంగా తీర్చిదిద్దారు కాగా ఈ సారి ట్రాఫిక్ ను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతికులంగా మారనుంది. ఈ సందర్భంగా ఎస్పీ అటవీ శాఖ అధికారులను అభినందించారు.వాహనదారులకు ఇబ్బంది కలగకుండా రేడియం స్టిక్కర్లు ఏర్పాటు.ఎస్పీ మాట్లాడుతూ పార్కింగ్ ప్రాంతంలో వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్పష్టమైన రేడియం స్టిక్కర్లు, దిశానిర్దేశక సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని, రాత్రి సమయంలో కూడా స్పష్టంగా కనిపించేలా సూచికలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎస్పి ఆదేశించారు.వాహనాలు సులభంగా వచ్చేందుకు అవసరమైన ర్యాంపులు ఏర్పాటు చేయాలని తెలిపారు.పార్కింగ్ నుంచి ఆలయ మార్గం వరకు ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల సాఫీగా రాకపోకలు జరిగేలా ముందస్తు ప్రణాళిక రూపొందించారు. మేడారం జాతరను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపిఎస్ తెలిపారు.

# పెంక వాగు గ్రామంలో మలేరియా సర్వే

**వెంకటాపురం ప్రభాతవార్త**



చలికాలంలో ఆరోగ్యం పై జాగ్రత్తలు పాటించాలని వైద్య అధికారులు అన్నారు. బుధవారం తిప్పాపురం సబ్ సెంటర్ పరిధిలోగల పెంక వాగు గ్రామంలో వైద్య అధికారులు పర్యటించారు. ఇంటింటి మలేరియా సర్వేను వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలతో సర్వేను నిర్వహించినట్లు తెలిపారు. రక్తపోటు,మధుమేహం నెల వారి మందులు తప్పనిసరిగా వాడాలని గ్రామస్థులకు తెలియచేసారు. వ్యాధుల నుండి గ్రామస్తులు జాగ్రత్తలు పాటించాలన్నారు. చలికాలంలో నిండా దుస్తులు ధరించాలని వైద్య సిబ్బంది తెలిపారు.రక్తపూత సేకరణ, రెండు ఆర్డిటి నిర్ధారణ పరీక్షలు, రెండుబాలింతలు ఇద్దరూ జలుబు, దగ్గు కి మందులు అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ మేడారం జాతరను వైభవోపేతంగా నిర్వహించాలి

**అధికారులు సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలి.**

**భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలిసి శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర 21 లైన్ శాఖల జోనల్, నోడల్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతరకు, గద్దెల పునరుద్ధరణ కు ప్రభుత్వం 251 కోట్ల రూపాయల నిధులతో శాశ్వత అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, గిరిజనుల ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటేలా అంగరంగ వైభవంగా జాతరను నిర్వహించాలని పేర్కొన్నారు.గత జాతరలో వచ్చిన భక్తుల సంఖ్యతో పోలిస్తే , భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వనదేవతల దర్శనం జరిగే విధంగా సౌకర్యాలు కల్పించాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ జాతర విజయవంతం చేయాలని




తెలిపారు. జాతర సమయంలో ముఖ్యంగా పారిశుద్ధ్య సమస్యలు తలెత్త కుండా ఆలయం పరిసర ప్రాంతాలు, జన సందోహాలు కలిగిన కూడలిలో పారిశుద్ధ్య కార్మికుల ద్వారా వ్యర్థాలను తొలగించాలని, భక్తులకు త్రాగునీరు అందుబాటులో ఉండే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రేపటి నుండి నోడల్ అధికారులు మేడారం లో జోన్స్, సెక్టార్స్ లలో ఫీల్డ్ విసిట్ నివేదికలు సమర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జోనల్ అధికారులు, నోడల్ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంజుల మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

**సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు పంజాల మంజుల మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం పసర సిపిఎం పార్టీ కార్యాలయం పంజాల మంజుల సంస్కరణ స భకదారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంజుల చిత్రపటానికి పూలమాలవేసి సంతాపం ప్రకటించారు అనంతరం వెంకటరెడ్డి మాట్లాడుతూ మంజుల చిన్నతనం నుండి పంజుల మంజుల భర్త శ్రీనివాస్ అడుగుజాడల్లో నడిచిందని ఆయన తెలిపారు. భర్త శ్రీనివాస్ ప్రజాసంఘాలలో పనిచేస్తూ అనేక పోరాటాల్లో పాల్గొన్నారని ఆయన అడుగుజాడల్లో మంజుల తన చివరి శ్వాస వరకు పాల్గొన్నదని ఆయన తెలిపారు. కార్యకర్తల పట్ల అంకితభావం పార్టీ పట్ల విశ్వాసం కలిగి ఉండేదని ఆయన అన్నారు. సిపిఎం పార్టీ మంజుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు పొదిల చిట్టిబాబు, తీగల ఆగి రెడ్డి మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి మండల కమిటీ సభ్యులు గుండు రామస్వామి, కన్నోజు సదానందం, అంబాల మురళి, వంక నాగేష్, మారబోయిన సారయ్య, మడకం రాజు, క్యాతం సూర్యనారాయణ, కొట్టం కృష్ణారావు, గ్రామ నాయకులు పల్లపు రాజు మంచాల కవిత, ,శ్రీరామోజు సువర్ణ, కందుల రాజేశ్వరి, సంకినేని రాజేశ్వరి, గుండు లెనిన్, కాప కోటేశ్వరరావు, మోటం సాంబయ్య వార్డు సభ్యులు జ్యోతి ,అనిల్, ఐలయ్య, పాల్గొన్నారు.

# రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**గోవిందరావుపేట ప్రభాత వార్త**

మండల కేంద్రంలోని సోమల గడ్డ క్రాస్ రోడ్ పి. ఎస్. ఆర్. ఫంక్షన్ హాల్ లో బుధవారం రెడ్డి సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. రెడ్డి సంక్షేమ సంఘం మండల కమిటీ గోవిందరావుపేట ఆధ్వర్యంలో 2026 క్యాలెండర్ ఆవిష్కరించినారు వివిధ గ్రామాల నుంచి గోవిందరావుపేట మండలంలోని రెడ్డి బంధువులందరూ పురుషులు, మహిళలు ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున హాజరయ్యారు. అలాగే ఉప సర్పంచ్ లను వార్డ్ మెంబర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా జనవరి 11న ఓసి సింహ గర్జన చలో వరంగల్ మీటింగ్ కు వెయ్యిల సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని జనార్దన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిగోపు జయపాల్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయస్థాయిలో ఈ.డబ్ల్యూ. ఎస్.కమిషన్ ఏర్పాటుకు కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోపు జయపాల్ రెడ్డి, రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు,అప్పమ్మ రాంరెడ్డి ఓసి జేఏసీ జాతీయ చైర్మన్,బుట్టం గారి మాధవరెడ్డి రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు,పిట్ట శ్రీనివాస్ రెడ్డి హైకోర్టు సుప్రీంకోర్టు అడ్వకేట్,పల్లె జయపాల్ రెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షులు,కొమురెల్లి భూమిరెడ్డి,బద్ధం సుదర్శన్ రెడ్డి




ఇదినూరి వెంకట పాపిరెడ్డి,పాశం మాధవరెడ్డి,బొబ్బ మధుసూదన్ రెడ్డి ,పిన్నింటి మధుసూదన్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం గోవిందరావుపేట మండల కమిటీ, సూది రెడ్డి జనార్ధన్ రెడ్డి అధ్యక్షులు, అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి దేవరపల్లి మల్లారెడ్డి .చింతల లింగారెడ్డి మిరియాల యాదగిరి రెడ్డి మట్ట వెంకట పాపిరెడ్డి కొత్త సుధాకర్ రెడ్డి కొమ్మూరి సంజీవరెడ్డి బురెడ్డి మధుసూదన్ రెడ్డి వంగాల సోమిరెడ్డి భేతి సమ్మిరెడ్డి చాపల సోమిరెడ్డి గోలి వినోద మహిళ అధ్యక్షురాలు అంతిరెడ్డి రమాదేవి .రెండేళ్ల భారతమ్మ యాస పూలమ్మ కందల పద్మ ముడుపు విజయ సామ సమ్మక్క బైరి లక్ష్మి తదితరులువివిధ గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు

# నూతన దాభాను ప్రారంభించిన బడే నాగజ్యోతి

**మంగపేట డిసెంబర్ 31, ప్రభాతవార్త.**

మంగపేట మండలం లోని కమలాపురం లో బుధవారం నూతన కావేరి దాబా ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి. మంగపేట మండలం కమలాపురం గ్రామనీకి చెందిన బీఆర్ఎస్ కమలాపురం మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు ఇదునూరి రవీందర్ కమలాపురం లో హెచ్ పి పెట్రోల్ బంక్ ప్రక్కన నూతన కావేరి దాబా ఏర్పాటు చేశారు. ఈ నూతన దాబాను రిబ్బన్ కట్ చేసి నాగజ్యోతి ప్రారంభించారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోరెం సంతోష్, కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కని శ్రీనివాస్, మాజీ ఎం పి పి కోనేరు నగేష్,, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, జగదీష్ , పప్పు వెంకట్ రెడ్డి చిలకమర్రి రాజేందర్, చీకుర్తి సుధాకర్, పబ్బోజు సత్యనారాయణ, గాదె శ్రీనివాస్ చారి , యాదండ్ల రాజయ్య, చల్లగురుగుల తిరుపతి, పగడాల వెంకట్ రెడ్డి. పంజాల సత్యం, గంగుల శ్రీను,ఏటూరునాగారం టౌన్ అధ్యక్షులు ఖాజాపాషా, నర్సింహసాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, కొత్త మల్లూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు మునిగాలా సాంబులు, బీ ఆర్ ఎస్ వీ జిల్లా నాయకులు కొమరం సిద్దు , సోషల్ మీడియా మండల ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, కమలాపురం గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ బీస సాంబయ్య, కొత్త మల్లూర్ గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ మునిగేలా నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఏటూర్‌నాగారం వార్త

# రాష్ట్ర ప్రభుత్వ శౌర్య పథకం అందుకున్న డిఎస్పి రవీందర్.

**ఘనంగా అభినందించిన ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్,ఐపిఎస్.**

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త.ములుగు జిల్లా డీఎస్పీ ఎన్. రవీందర్ కి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన శౌర్య పథకంను ప్రదానం చేసింది. తన సేవా కాలంలో చూపిన అసాధారణ ధైర్యసాహసాలు, కర్తవ్యనిష్ఠకు గాను ఈ పురస్కారం అందించబడింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పి సుధీర్ రామనాథ్ కేకాన్ ఐపీఎస్ డీఎస్పీ ఎన్. రవీందర్ ని ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం డిఎస్పి రవీందర్ పని చేసిన కఠినమైన అటవీ ప్రాంతాల్లో మావోయిస్టు నిరోధక చర్యల్లో చేసిన కృషికి, వరద సహాయక చర్యల్లో, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తు నిర్వహణలో, గ్రామపంచాయతీ ఎన్నికలు మరియు మేడారం మహాజాతర నిర్వహణలో డీఎస్పీ రవీందర్ చూపిన ధైర్యం, సమర్థత ప్రశంసనీయమని ఎస్పీ పేర్కొన్నారు.ఇలాంటి అధికారులు జిల్లా పోలీస్ విభాగానికి గర్వకారణమని,యువ పోలీస్ అధికారులకు ఆదర్శంగా నిలుస్తారని ఎస్పీ తెలిపారు.

# నాన్ బెయిల్బుల్ వారెంట్ జారీ

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**

తమిళనాడు రాష్ట్రానికి చెందిన రాజ మణికానుప్రకాష్ 2014లో ములుగు పట్టణంలో గేటుకు తాళం పగలగొట్టి ఓ ఇంట్లో ప్రవేశించి బాధితులను కత్తితో బెదిరించి నాలుగు తులాల బంగారు నగలు, పదివేల రూపాయల నగదు దోచుకున్నాడు.మొత్తం విలువ లక్షయ పది వేల రూపాయలు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.2022లో నిందితుడిపై చార్జిషీటర్ దాఖలు చేయగా కోర్టులో కేసు విచారణ జరుగుతుంది ఈ కేసులో కోర్టుకు హాజరు కాకపోవడంతో నిందితుడిపై ఈ ఏడాది ఏప్రిల్ 28న కోర్టు నాన్ బెయిల్బుల్ వారెంట్ ను జారీ చేసింది.నిందితుడి చిరునామా సరిగా లేకపోవడంతో వారెంట్ నకలు ములుగు పట్టణంలో పలు బహిరంగ ప్రదేశాల్లో మంగళవారం అతికించారు.30 జనవరి 2026 లోగా ములుగు కోర్టులో హాజరు కావాలని సూచించారు.సమాచారం తెలిసినవారు ములుగు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వగలరని ములుగు ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.

# రామప్ప చెరువు ఆయకట్టుకు పూర్తిస్థాయి సాగుకు తైబెంది ఖరారు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**



రామప్ప చెరువు పరిధిలో ని ఆయకట్టులో సాగవుతున్న పూర్తిస్థాయి పంట సాగుకు అనుమతినస్తున్నట్లు ములుగు నీటిపారుదల శాఖ డి ఈ రవీందర్ తెలిపారు. బుధవారం పాలంపేట గ్రామంలోని రైతువేదిక హాలులో జరిగిన నీటిపారుదల, వ్యవసాయ, రెవిన్యూ ,మరియు రైతులతో తైబందీ గురించి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామప్ప చెరువులో 33 ఫీట్ల నీటి సామర్థం ఉన్నందున రామప్ప చెరువు ఆయకట్టు పూర్తిగా సాగుకు అనుకూలంగా వీలవుతుందని డి ఈ.పేర్కొన్నారు. రామప్ప చెరువు లోని పంట సాగు కోసం అధికారులు రైతుల తో నిర్వహించిన సమావేశం పూర్తిస్థాయి పంట సాగు కోసం ఏకగ్రీవ తీర్మానం జరిగిందని డి ఈ తెలిపారు. జనవరి 5వ తేదీ నుండి కాలువలు నీటి విడుదల జరుగుతుందని డి ఈ రవీందర్ అన్నారు. చెరువులో కానీ కాలువలలో మోటర్లు ఇంజన్లు బిగించి అనైతికంగా నీటిని వాడుకుని రైతులకు ఇబ్బంది కలిగించినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని డి ఈ రవీందర్ హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గిరిబాబు ,ఏఈ శివకుమార్, ఏవో శైలజ, ఏఈఓ సునీల్, రైతులు, జగన్మోహన్రావు, బుర్ర సమ్మయ్య, వాకులా భరణం శ్రీనివాస్, దండేపల్లి సారంగం, తడుక బాబు, పంతుల ఐలయ్య బుసిగింపుల కిష్టయ్య, పాలంపేట, రామంజపూర్, వెలుతుర్లపల్లి, నారాయణగిరిపల్లి, గ్రామాల రైతులు తదితరు పాల్గొన్నారు

# కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుని ఆధ్వర్యంలో సర్పంచులకు సన్మానం

**రాయపర్తి ప్రభాత వార్త డిసెంబర్ 31**

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గార్ల ఆదేశాల మేరకు, రాయపర్తి మండలం,రాగన్న గూడెం గ్రామంలోరాగన్న గూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు పూలుగు శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో..నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు,సన్మానం చేసి,శుభాకాంక్షలు తెలిపి,త్వరలో రాబోయే ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలనూ సన్నద్ధం చేసిన, రాయపర్తి మండలం అధ్యక్షుడు , ఈదులకంటి రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ సమన్వయంతో పనిచేసి,పార్టీ అభివృద్ధికి కృషి చెయ్యాలని,ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు దేశానికే ఆదర్శం అని,రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో,బ్లాక్ అధ్యక్షుడు హామ్యా నాయక్, వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మరియు స్థానిక కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ వీరభద్రస్వామి దేవాలయం హుండీ లెక్కింపు

**భీమదేవరపల్లి: డిసెంబర్ 31 (ప్రభాత వార్త)**



శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్త కొండ లో దేవాలయ ఆవరణ లో బుధవారం జరిగిన హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ డివిజన్ పరిశీలకులు అనిల్ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగింది. ఈ లెక్కింపులో ఐదు నెలల పదిహేను రోజుల హుండీ ఆదాయం నోట్ల ద్వారా 804270, నాణెములు ద్వారా 64472 రూపాయలు, మొత్తం ఆదాయం 868742 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి పి కిషన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ గ్రామ సర్పంచ్ సిద్ధమల్ల రమా రమేష్, ఉప సర్పంచ్ యాదగిరి ,వార్డు సభ్యులు, ఆలయ అర్చకులు రాజయ్య, రాంబాబు,శ్రీకాంత్ , రమేష్ ,సందీప్ సిబ్బంది రవీందర్, శ్రీధర్, అనూష, రాజేందర్, రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు ,భక్తులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా రాకేష్ రెడ్డి

**హసన్ పర్తి, డిసెంబర్ 31, ప్రభాతవార్త.**

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో హసన్ పర్తి మండలంలోని గుంటూరు పల్లె గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన చల్ల రాకేష్ రెడ్డి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు రాకేష్ రెడ్డిని మండలంలోని సర్పంచ్ లందరూ కలిసి ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ముందుంటానని ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి వారికి హామీ ఇచ్చాడు. పెట్టుకున్నాడు

# మరణించిన భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన తొట్ల.రాజు యాదవ్



**కాజీపేట్ డిసెంబర్31(ప్రభాతవార్త)**

కాజీపేట సిద్ధార్థ నగర్ నందు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే,బోనగిరి. ఆరోగ్యం,కుమారుడైన బోనగిరి.రవీందర్ అనారోగ్యంతో మరణించగా వారి భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ ప్రధాన కార్యదర్శి మాజీ కార్పొరేటర్ తొట్ల.రాజు యాదవ్ ఈ తదితరులు పాల్గొన్నా రు.

# అబాకస్ జిల్లాస్థాయిలో పోటీలలో కుమ్మరి.రిషిక ప్రతిభ

**కాజీపేట్ డిసెంబర్31(ప్రభాతవార్త)**



సోమిడి కాజీపేట,సెయింట్ ఆన్స్ హైస్కూల్ రెండవ తరగతి చదువుతున్న,కుమ్మరి.రవికుమార్ కూతురు కుమ్మరి.రిషిక అబాకస్ పోటీలలో జిల్లా స్థాయిలో పాల్గొని రెండవ బహుమతి గెలుచుకుంది.దాదాపు 50 స్కూళ్లు పాల్గొన్నాయి.వారిలో రిషికా రెండవ బహుమతి సాధించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, తల్లితండ్రులు,తదితరులు అభినందించారు.

# కోరం నందుని పరామర్శించిన ఏఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి

**ములుగుజిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వా**



విద్యార్థి ఉద్యమ నాయకుడు కోరం నందుని హనుమకొండ ఒజాస్ హాస్పిటల్ లో ఏఎస్ యు అధ్యక్షులు కొప్పుల రవి పరామర్శించారు .తాడ్వాయి నుంచి నర్సాపురం వెళ్లే మార్గం లో ఎదురుగా వస్తున్న ఇసుక లారీని తప్పించబోయి ప్రమాదానికి గురి అయినట్లు తెలిపారు. గత మూడు రోజులుగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారన్నారు.కోరంనందు కుటుంబానికి ఆదివాసి విద్యార్థి సంఘం అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ తరఫున ఆర్థిక సహాయం చేస్తామని ధైర్యంగా వుండాలని కోరం నందుకు తెలియ చెప్పారు.

# మడికొండ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ

**కాజిపేట్ డిసెంబర్31(ప్రభాతవార్త)**



వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్న సెంట్రల్ జోన్ డిసిపి,దార.కవిత,మడికొండ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలలో భాగంగా సందర్శించారు.ఈ సందర్భంగా స్థానిక మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్, ఏసీపి,కాజీపేట్,పి.ప్రశాంత్ రెడ్డి,డీసీపీ కి గౌరవ సూచకంగా పూల మొక్కను అందించి లోపలికి ఆహ్వానించిన పిదప స్థానిక పోలీస్ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం స్థానిక పోలీస్ సిబ్బంది తో మాట్లాడి వారి కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేసిన తర్వాత స్టేషన్ పరిసరాలను గుర్తించి మడికొండ ఇన్స్పెక్టర్ కిషన్,కాజీపేట్ ఏసిపి ఆధ్వర్యంలో మామిడి చెట్టునునాటారు.అనంతరం స్టేషన్లో ఉన్న అన్ని గదులను పరిసరాలను శుభ్రంగా ఉన్నాయా లేదా అని ప్రత్యక్షంగా చూసిన తర్వాత స్టేషన్ కి సంబంధించిన గత మూడు సంవత్సరాల నేరాలకు సంబంధించి న వివరాలు తీసుకుని వాటిని తగ్గించడం కోసం తీసుకున్న చర్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా రోడ్డుప్రమాదాలు,దొంగతనాలు, నివారణ కోసం తీసుకున్న చర్యలు గురించి వివరించారు.

# ఎన్.వి. రామ్ కుమార్ సేవలు మరువలేం

**డిపో మేనేజర్ వేణుగోపాల్**




**డిసెంబర్ 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఎన్.వి.రామ్ కుమార్ సేవలు మర్చిపోలేము అని కుషాయిగూడ డిపో మేనేజర్ వి. వేణుగోపాల్ అన్నారు. బుధవారం రామ్ కుమార్ పదవీ విరమణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 30 సంవత్సరాలు రామ్ కుమార్ ఆర్టీసీకి సేవ చేశారని అన్నారు. అలాగే తనకు ఇద్దరు పిల్లలు. ఒక కూతురు ఒక కొడుకు ని వారు చక్కగా తీర్చిదిద్దారని, కొడుకు కౌశిక్ బీటెక్ చదివి అతిపెద్ద సాఫ్ట్వేర్ కంపెనీ అమెజాన్ లో ఉద్యోగం చేయుచుండగా, కుమార్తె సుమేధ ఎంబీఏ చదివి డిలైట్ ఇంటర్నేషనల్ కంపెనీలో ఉద్యోగం చేస్తుందని అన్నారు. అంతేకాక రామ్ కుమార్ మంచి ఇంద్ర జాలికుడని, మానసిక వికలాంగులకు ఇంద్రజాల శిక్షణ ఇచ్చి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి వారిచే ప్రదర్శనలిప్పించారని గుర్తుచేశారు. ఆర్టీసీలో అనారోగ్యం హఠా త్ మరణం లేదా ఇతర సమస్యల వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాల పిల్లలను ఆర్థికంగా ఆదుకోవడం కోసం విరాళాలు సేకరణ చేసి వారికి సహాయం చేయడం అనేవి రామ్ కుమార్ యొక్క మానవత్వానికి దర్పణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ ప్రతినిత్యం ఆర్టీసీ కార్మికుల సమస్యలపై పత్రికల్లో వచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆర్టీసీ గ్రూపులలో తెల్లవారుజామున మూడు గంటలకే కటింగ్ పెట్టి అందరికీ తెలియజేసేవాడని అన్నారు. ఎన్ వి రాన్ కుమార్ సేవలు యూనియన్లకు అతీతంగా ఉండి ప్రతి ఒక్కరికి సహాయం చేసే వారని... అటువంటి మిత్రుడు ఈరోజు రిటైర్మెంట్ అవ్వడం ఒకరకంగా చాలా బాధాకరంగా ఉన్న వయస్సు రీత్యా తప్పదు కాబట్టి తన మిగిలిన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా నిండు నూరేళ్ల గడపాలని కోరుకుంటున్నట్లు వివిధ కార్మిక సంఘాల నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి, ఎమ్ ఎఫ్ వ్యాస్ లతోపాటు డిపో సూపర్వైజర్లు, ఏడీసీలు, కంట్రోలర్లు, కండక్టర్లు, డ్రైవర్లు, సెక్యూరిటీ సిబ్బంది, డి ఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు

**డిసెంబర్ 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా హనుమకొండ జిల్లా, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరం జిల్లావ్యాప్తంగా అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు కీలకంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని ఎమ్మెల్యే తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు వ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, రహదారి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. అనుమతి లేని బాణాసంచా వాడకాన్ని నివారించాలని, రాత్రి వేళల్లో శబ్ద కాలుష్యం తగ్గించేలా సహకరించాలని తెలిపారు. మహిళలు, పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పోలీసు మరియు మున్సిపల్ అధికారుల సూచనలను ప్రజలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, సంతోషం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షి స్తూ, ప్రజల సహకారంతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.

# రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు మంత్రి పొన్నం ప్రభాకర్,

**భీమదేవరపల్లి: డిసెంబర్ 31 (ప్రభాతవార్త**



)రాష్ట్ర ప్రజలకు రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు 2025 సంవత్సరంలోని తీపి జ్ఞాపకాలు, సాధించిన అంశాలను ,ఈ 2026 నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మరిన్ని విజయాలు సాధించాలని ప్రార్థించారు. కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.ప్రజా పాలన ప్రభుత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో యువతకు మరిన్ని అవకాశాలు పెరిగి, రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను. అందరం ఐక్యతతో, ఆశావహ దృక్పథంతో కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ, రాష్ట్ర ప్రగతికి కలిసికట్టుగా కృషి చేద్దామని పేర్కొన్నారు.

# నేరాలు ఘోరాలు 2025

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెరిగిన నేరాల ఘటనలు..

## నిషేధిత గుట్కా గంజాయి డ్రగ్స్ విక్రయాలు

## అదేబాటలో..అవినీతి వలలో పడిన అధికారుల బాగోతం తక్కువేం కాదు..

## టెక్నాలజీ అందుబాటులో ఉన్నా ఆగని క్రైం ఆక్టివిటీస్.

**వరంగల్ క్రైం డిసెంబర్ 31 ప్రభాతవార్త**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో నేరాల నియంత్రణ గుట్కా గంజాయి డ్రగ్స్ ప్రభుత్వ నిషేధిత కార్యకలాపాలు యధావిధిగా కొనసాగాయి. వరంగల్ హనుమకొండ జనగాం భూపాలపల్లి ములుగు మహబూబాబాద్ ఉమ్మడి జిల్లాలు కేంద్రంగా వ్యాపార వాణిజ్యం జోరుగానే నడిచింది. ప్రభుత్వ అధికారులకు అందుబాటులో టెక్నాలజీ ఎంత ఉన్నా నిందితులు నేరాలకు పాల్పడుతూనే ఉన్నారు. అధికారులు ఎంత ఉక్కుపాదం మోపుతున్న ప్రభుత్వ నిషేధిత క్రయవిక్రయాలు తగ్గడం లేదు. హత్యలు దోపిడీలు గంజాయి డ్రగ్స్ కాంటాక్ట్స్ అవినీతి ఏది తక్కువ ఏం కాదంటూ యధావిధిగా జరిగాయని 2025వ సంవత్సరం నిరూపించింది.

**నేర నియంత్రన..**

వరంగల్ హనుమకొండ మహబూబాబాద్ జనగాం ములుగు భూపాలపల్లి పాత ఉమ్మడి వరంగల్ జిల్లాలో నియంత్రణ చూసినట్లయితే గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం సుమారు ఒక శాతం పెరిగినట్టుగా పోలీసు అధికారుల ఘనంకాలు చెబుతున్నాయి. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో నియంత్రణలో నేరాలు వున్నాయని పోలీసు శాఖ చెప్పినా నేరాల ఘటనలు యధావిధిగా సాగాయని అర్థమవుతుంది. ప్రతి జిల్లాలో పోలీసు అధికారుల తెలిపిన ఘనంగాలు ఎక్కడ పెద్దగా తగ్గినట్టుగా కనిపించడం లేదు. పోలీసు శాఖకు టెక్నాలజీ ఎంత అందుబాటులో ఉన్న నేరగాళ్లు అంతకుమించి నేరాల ఘటనలకు పాల్పడ్డట్టుగానే తెలుస్తోంది. మహిళలపై నేరాలు కొద్దిగా దగ్గ ముఖం తప్ప మిగతా అన్నియు యధావిధిగా సాగినట్టుగా అర్థమవుతుంది. నమోదు అయిన నేరాల్లో హత్య, దోపిడి, దొంగతనాలు జరిగినట్టుగానే గత ఏడు అనుభవాలు సూచిస్తున్నాయి.

**నిషేధిత వ్యాపారాలు..**

ప్రభుత్వం నిషేధించిన గంజాయి గుట్కా డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు ఉమ్మడి జిల్లాలో యధావిధిగా కార్యకలాపాలు జరిగాయి. వరంగల్ జిల్లా కేంద్రంగా భూపాలపల్లి జనగాం మహబూబాద్ ములుగు జిల్లా కేంద్రాలతో పాటు మండల కేంద్రాల వరకు గంజాయి కార్యకలాపాలు జరుగుతున్నట్టుగా తెలుస్తోంది. టాస్క్ ఫోర్స్ విజిలెన్స్ ప్రత్యేక పోలీస్ శాఖ ఎన్ని దాడులు చేసిన చిరు వ్యాపారం తప్ప పెద్ద వ్యాపారం పట్టుకున్న సందర్భంగా లేవని ఉమ్మడి జిల్లా వాసులు ఆరోపిస్తున్నారు. గంజాయి డ్రగ్స్ యువత కళాశాల, పాఠశాల వరకు చేరినట్టుగా ప్రభుత్వ అధికారుల లెక్కలతోపాటు సామాజిక వేత్తలు ఏకీభవిస్తున్నారు. ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు మరింత ఉక్కు పాదం మోపి గంజాయి గుట్కా డ్రగ్స్ రహిత జిల్లాగా రూపొందించాల్సిన అవసరం ఉందని మేధావి వర్గం ప్రజా సంఘాలు కోరుతున్నారు.

**అవినీతి అధికారులు..**

నేరాలుఘోరాలు ప్రభుత్వ నిషేధిత గంజాయి గుట్కా డ్రగ్స్ వ్యాపారాలు ఒకవైపు కొనసాగుతున్నాయి. లక్షల జీతాలు తీసుకుంటున్న అధికారులు అవినీతి నిరోధక శాఖకు చిక్కి అవినీతి నేరాల శాతాన్ని పెంచుతున్నారు. అవినీతికి పాల్పడిన శాఖల్లో రెవెన్యూ పోలీస్ ఇరిగేషన్ ఒకటేమిటి అన్ని శాఖలకు చెందిన వారే ఉన్నట్టుగా ఇటీవల పట్టుబడిన అధికారులను చూస్తే తెలుస్తుంది. అవినీతి నేరాలు ప్రభుత్వ నిషేధ వ్యాపారాలు ప్రభుత్వం ప్రజలే కాకుండా పరిపాలన ప్రభుత్వ అధికారులు సైతం భాగస్వాములు అయినప్పుడే ఇలాంటివి నిరోధించే అవకాశం ఉంటుందని సామాజిక వేత్తలు ప్రముఖులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఓ సంవత్సరకాలం గడిచి నూతన సంవత్సరానికి స్వాగతం పలికింది.




# గీసుగొండ మండల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి ఆదేశం

**గీసుగొండ ప్రభాతవార్త**

కొత్త సంవత్సరం వేడుకలలో భాగంగా ఎలాంటి డీజెల కు అనుమతి లేదు . ప్రజలు గమనించి సహకరించగలరు.నిబంధనలకు విరుద్ధంగా డీజెలు పెట్టినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయి.నూతన సంవత్సర వేడుకలు ఎవరిని కించపరిచే విధంగా, ఇబ్బందులకు గురి చేసే విధంగా ఉండరాదు. అలా చేస్తే వారి పై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోబడును. మద్యం సేవించి వాహనాలు నడపరాదు మద్యం, మత్తు పదార్థాలు సేవించి పట్టుబడితే కేసులు తప్పవు. డిసెంబర్ 31 మరియు జనవరి 1 రోజులలో గీసుగొండ ప్రాంతం అంతట డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రజలు ఎవరు కూడా డిసెంబర్ 31 రాత్రి రోడ్లమీద కేకులు కట్ చేయడం గానీ, బైకుల మీద ఓవర్ స్పీడ్ తో ర్యాష్ గా డ్రైవింగ్ కఠోర శబ్దాలతో వాహనాలను నడపడం గాని చేయరాదు. ముఖ్యంగా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించరాదు ,మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలి. రోడ్ల పైన క్రాకర్స్ కాల్చడం వంటివి చేయరాదు...డిసెంబర్ 31 అనేది ప్రతి సంవత్సరం వస్తుంది కానీ జీవితం కోల్పోతే మళ్ళీ రాదు కావున అందరూ గమనించగలరు .ముఖ్యంగా యువత ఒక్కరోజు ఆనందం గురించి జీవితాన్ని కోల్పోవద్దు. అదేవిధంగా చైనా మాంజా ఉపయోగించడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాటిని నిషేధించడం జరిగింది. కావున చైనా మాంజా వినియోగించకూడదు. అలాగే ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయి...అత్యవసర సమయంలో పోలీసుల సహాయం కోసం 100 కాల్ చేయాలని, నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోని పోలీసులకు సహకరించాలని గీసుకొండ సిఐ డి . విశ్వేశ్వర్ అన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లలో పారదర్శకత - సమర్థత కీలకం

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**జనగామ టౌన్, డిసెంబరు 31 ప్రభాతవార్త :**

ఎన్నికల ఏర్పాట్లలో పారదర్శకత, సమర్థత అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి జనగామ మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న ఎన్నికల సంబంధిత పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఓటర్ల వార్డ్ మ్యాపింగ్, పోలింగ్ స్టేషన్ మ్యాపింగ్ పనుల పురోగతిని సమీక్షించారు.ఓటరు జాబితాల్లో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతీవార్డుకు సంబంధించిన ఓటర్ల వివరాలు సక్రమంగా మ్యాప్ కావాలని, ఎన్నికల నిర్వహణకు ఈ ప్రక్రియ ఎంతో కీలకమని అధికారులకు స్పష్టంగా ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ స్టేషన్ వారీగా ఉన్న ఓటరు డేటాను మున్సిపాలిటీ పరిధిలో వార్డు వారీగా పునర్వ్యవస్థీకరించే ప్రక్రియను అధికారులు సమగ్రంగా సమీక్షించారు.డేటా ఖచ్చితత్వం, పారదర్శకత, భవిష్యత్తు ఎన్నికల నిర్వహణకు అనువుగా ఉండే విధంగా ఈ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు.ఎన్నికల ఏర్పాట్లలో పారదర్శకత, సమర్థత అత్యంత కీలకమని పేర్కొన్నారు.



# వసతి గృహాల్లో విద్యార్థులను సొంత పిల్లలాగా చూసుకోవాలి

## నిరక్ష్యం చేస్తే కఠిన చర్యలు

## కలెక్టర్ కార్యాలయంలో మంత్రి అడ్లూరి సమీక్ష

**భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**




వసతి గృహాల్లో విద్యార్థులను తమ పిల్లల్లాగా చూసుకోవాలని, నిరక్ష ్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర షెడ్యూల్ కులాలు, గిరిజన సంక్షేమం, దివ్యాంగులు వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ సాధికారిక శాఖ మాత్యులు అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ తెలిపారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, పోలీస్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు, ఆర్సీఓలు, జిల్లా కో ఆర్డినేటర్లు, ఎస్సి కార్పొరేషన్ ఈడీలతో వసతి గృహాలు నిర్వహణ, సౌకర్యాలు, విద్యార్థులకు వైద్య పరీక్షలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వసతి గృహాల్లోని విద్యార్థులను తమ పిల్లల్లాగా చూసుకోవాలని, ఎలాంటి నిరక్ష ్యం జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. వసతి గృహాల విద్యార్థుల భద్రత, విద్య, భోజనం, వైద్య సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందన్నారు. జిల్లాల వారీగా విద్యార్థుల సంఖ్య, ఉత్తీర్ణత శాతం, అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ ఫలితాల కోసం స్టడీ అవర్స్ తప్పనిసరిగా నిర్వహించాలని, విద్యార్థులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేపట్టాలని ఆదేశించారు. అనుమతి లేకుండా విద్యార్థులను బయటకు పంపకూడదని, వసతి గృహాల్లోకి బయటి వ్యక్తులు రానీయకూడదని స్పష్టం చేశారు. వసతి గృహాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి గ్రీన్ ఛానల్ ఏర్పాటు ద్వారా ప్రతినెల వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి హాస్టల్ పర్యవేక్షణకు ప్రత్యేక పర్యవేక్షణ అధికారిని నియమించి విద్యార్థులతో మమేకమై డైట్, మెనూ, సంరక్షణ పాటించేలా చూడాలని సూచించారు. ప్రతి హాస్టల్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని, షీటీమ్ ద్వారా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి స్పష్టం చేశారు.భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వసతి గృహాల అభివృద్ధికి ఎస్ డి ఎఫ్ నుంచి రూ.6 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మరుగుదొడ్లు, తాగునీటి సమస్యలపై శాఖల అధికారులు నివేదికలు అందించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది తప్పనిసరిగా ఉండాలని, ఏజెన్సీ ద్వారా సెక్యూరిటీ సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటామన్నారు. కాస్మెటిక్, డైట్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని, విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తప్పులు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కొరికిశాల, భూపాలపల్లి అర్బన్ పాఠశాల ఘటనపై జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ వసతి గృహాల్లో సౌకర్యాలు, డైట్ కాస్మెటిక్ చార్జీల పర్యవేక్షణకు మండల ప్రత్యేక అధికారులు, పోలీస్ తదితర శాఖల సమన్వయంతో నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరిస్, సత్య శారద, భూపాలపల్లి ఎస్పీ సంకీర్త్, ఐటిడిఏ పీఓ చిత్రామిశ్రా, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ్మ, ఎస్సి అభివృద్ధి శాఖ అదనపు డైరెక్టర్ సి శ్రీధర్, ఎస్సి కార్పొరేషన్ జనరల్ మేనేజర్ హన్మంతు నాయక్, గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ పోశం, మంత్రి ఓఎస్డీ విజయ్ కుమార్, పిఆర్వో అమృత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పార్టీ మారడం సరైందికాదు..



**తరిగొప్పుల, డిసెంబరు 31 ప్రభాతవార్త :** ఆపద కాలంలో కాంగ్రెస్ పార్టీ అండగాఉండగా, అలాంటి తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడవడం సరికాదని పార్టీ మండల అధ్యక్షుడు వగల బోయిన యాదగిరి అన్నారు. తరిగొప్పుల మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ అంకుశాపూర్ గ్రామానికి చెందిన బైకని బాలరాజ్ అనే వ్యక్తి ఇన్నిరోజులు బలమైన కాంగ్రెస్ పార్టీ సేవలు పొంది, కార్యకర్తలను, ప్రజలను మోసం చేసి బిఆర్ఎస్ పార్టీలోకి మారడంపై తీవ్రంగా ఖండించారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని తను చేసినట్టుగా బాలరాజు అనే నాయకుడు ప్రజలను నమ్మించి మోసం చేశాడని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని కాదని స్వతహాగా ఎంత గ్రామాభివృద్ధి చేస్తావో చూస్తామని గ్రామశాఖ నాయకుల సమక్షంలో సవాల్ విసిరారు. ఏది ఏమైనప్పటికీ ఇటువంటి నాయకులు కాంగ్రెస్ పార్టీని వీడినంతమాత్రాన పార్టీకి వచ్చే నష్టం ఏమీ లేదని, కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని, జిల్లా, మండలనాయకత్వం అండగా ఉంటుందన్నారు. అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న పార్టీని రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో అధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బ్రుంగి శివకుమార్, పింగిలి ఇంద్రారెడ్డి, కత్తుల సాయిరెడ్డి, మాదాసు బిక్షపతి, చిన్న మూర్తి యాదయ్య, కలవ రాజు, యాకుబ్ పాషా, మాన్సింగ్ తండా సర్పంచ్ కత్తుల కొమురయ్య, యాదగిరి, రవి, భాష, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ సన్మానోత్సవము



**బచ్చన్నపేట, డిసెంబరు 31 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బచ్చన్నపేటలో పని చేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు జీవనకుమారి పదవీవిరమణ సన్మానోత్సవ కార్యక్రమం బుధవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకట్‌రెడ్డి అధ్యక్షత వహించగా మండల విద్యాధికారి ఇర్రి వెంకట్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా గ్రామసర్పంచ్ అల్వాల నరసింహారావు, ఆదర్శ పాఠశాల చైర్మన్‌లత, ఉపసర్పంచ్ రజిత, వార్డ్ మెంబర్ కర్రె ప్రశాంత్, హాజరయ్యారు. ఈసందర్భంగా ఉపాధ్యాయురాలు జీవనకుమారి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకట్‌రెడ్డి జీవన కుమారి నిబద్ధతతో పనిచేసేవారని, వారు విరమణ పొందటం విద్యార్థులకు తీరని లోటు అని, వారు పిల్లలకు చక్కగా జీవశాస్త్రం బోధించే వారని కొనియాడారు. అనంతరం సర్పంచ్ అల్వాల నర్సింగరావు మాట్లాడుతూ జీవనకుమారి సేవలు కొనియాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంఖ్య పెంచడానికి అన్నివేళలా అందుబాటులో ఉండి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా టీయస్ పిఆర్‌టీయు జిల్లా భాద్యులు కొల్ల మహిపాల్‌రెడ్డి, నూకల ఎల్లారెడ్డి విచ్చేశారు. అలాగే అతిథులుగా మండల ఉపాధ్యాయసంఘ భాద్యులు పృథ్వీరాజు, సంతోష్, యాకస్వామి, మల్లారెడ్డి, కనకయ్య పాల్గొన్నారు.

## ఎలక్ట్రిసిటి ఎస్ఈని కలిసిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు



**జనగామ టౌన్, ప్రభాతవార్త :** జనగామ జిల్లాకేంద్రంలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఎస్ఇ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్.సంపత్‌రెడ్డి ని జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దీగోజు నరసింహచారి, కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దీగోజు సాంబాచారి ఆధ్వర్యంలో బుధవారం కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ కొరకు ప్రభుత్వం ఇచ్చినటువంటి ఫోర్త్ కేటగిరి కరెంటును జిల్లాలోని మా యొక్క కార్పెంటర్ షాపులకు ఇచ్చే క్రమంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఇందుకు ఎస్ఈ సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బత్తోజు సిద్దిరాములు, ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్ కుమార్, సుత్తోజు వీరాచారి, కాసోజు సంతోష్, ముమ్మాడి గణేష్, బత్తోజు వీరాచారి, మందోజు నరసింహచారి తదితరులు పాల్గొన్నారు.

**- నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..:** జనగామ పట్టణంలో ప్రముఖ లక్ష్మీ శ్రీనివాస ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాపు యాజమాన్యం వేములూరి రాజేంద్రప్రసాద్ తమ కస్టమర్ల, కార్పెంటర్ మిత్రుల ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దీగోజు నరసింహ చారి, దీగోజు సాంబాచారి, బత్తోజు. సిద్ది రాములు, చెల్లోజు నవీన్ కుమార్, కాసోజు సంతోష్, సుత్తోజు వీరాచారి, ముమ్మాడి గణేష్, 3సిద్దోజు రమేష్, బత్తోజు వీరచారి, మాజోజు సత్యనారాయణ, వడకంటి శ్రీరాములు, మందోజు నరసింహచారి పాల్గొన్నారు.

# పల్లాను కలిసిన మండలసర్పంచ్‌లు



**రఘునాథపల్లి, డిసెంబరు 31 ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన బిఆర్ఎస్ సర్పంచులు బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు వారాల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి కి పార్టీ సర్పంచులను పరిచయంచేసి, వారి గెలుపుకు సహకరించి గెలిపించినందుకు ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు. ముందస్తుగా 2026నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలనాయకులు గోవర్ధనగిరి సర్పంచ్ తోటకూరి సదానందం, మేకలగట్టు సర్పంచ్ ఇల్లెందుల రవి, మాజీ ఎంపిటీసీ శాగా నాగరాజు, ఆర్ఆర్ బంగ్లా సర్పంచ్ ఎడమ కోమలత కనుకరాజు, ఖిలషాపూర్ గ్రామ పార్టీ కోఆర్డినేటర్ ముప్పిడి శ్రీనివాస్, మదారం గ్రామశాఖ అధ్యక్షులు ఉమ్మగోని ఉప్పలయ్య, ఎల్లారెడ్డిగడ్డం గ్రామప్రధాన కార్యదర్శి కుమారస్వామి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నేతావత్ వీరన్న, రఘునాథపల్లి సోషల్ మీడియా ఇంచార్జి జోగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

---

## జనగామ వార్త



## కలెక్టర్ కాళ్లు మొక్కిన రైతు..

### - లైన్‌మెన్ పట్టించుకోవడంలేదని బాధితుడి వేడుకోలు



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ జిల్లాకేంద్రంలో ఓ రైతు తన ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయింది... పొలం దున్నేందుకు నీళ్లు లేవని ఎన్నిమార్లు చెప్పినా లైన్‌మెన్ పట్టించుకోవడంలేదని బాధిత రైతు గ్రోమోర్ కేంద్రాన్ని తనిఖీచేసేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ కాళ్లు మొక్కిన సంఘటన బుధవారం నెలకొంది. బుధవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా జనగామ మున్సిపల్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్‌తో కలిసి మున్సిపల్ ఎన్నికల గురించి



జరుగుతున్న పనులు పరిశీలించారు. అనంతరం మున్సిపల్ ఎదురుగా గల



గ్రోమోర్ కేంద్రాన్ని తనిఖీ చేసి యూరియా రికార్డులను పరిశీలించారు. అదేసమయంలో యూరియా సెంటర్ వద్ద ఉన్న జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్ గ్రామం అజ్మీరాతండాకు చెందిన అజ్మీర రవి గత పదిహేను రోజులకింద తన పొలంవద్ద ట్రాన్స్ ఫార్మర్ కాళిపోయిందని, నా పొలం దున్నడానికి నీళ్లు లేవని ఎన్నిమార్లు చెప్పినా లైన్‌మెన్ పట్టించుకోవడంలేదని అక్కడే ఉన్న జిల్లా కలెక్టర్‌కు నేరుగా విన్నవించి కాళ్లు మొక్కేందుకు ముందుకు వచ్చాడు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ బాధిత రైతు సమస్యను విని అతడి పని పూర్తిచేయాల్సిందిగా ఎస్ఈ ని ఆదేశించారు. కార్యక్రమంలో డీపీఏ అంబికా సోని, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**జనగామ టౌన్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** జనగామ జిల్లాకేంద్రంలోని చౌరస్తాలో న్యూ ఇయర్ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను పోలీసులు విస్తృతం చేశారు. ఈసందర్భంగా డీసీపీ రాజామహేంద్రనాయక్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం నుంచి జనగామ చౌరస్తాలోని జాతీయ రహదారిపై ఏసీపీ పండరి చేతన్ నితిన్ ఆధ్వర్యంలో సర్కిల్ సీఐ అబ్బయ్య, జనగామ ఎస్ఐ చెన్నకేశవులు, పోలీసు సిబ్బందితో కలిసి విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఎవరూ కూడా మద్యంసేవించి వాహనాలు నడిపినా, ట్రిపుల్‌రైడ్ చేసినా కఠినచర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజల పక్షానే ఉంటుంది

**చెన్నారావుపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజల పక్షానే ఉంటుందని మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్, గ్రామ సర్పంచ్ ధార రంజిత్ అన్నారు. మండలంలోని అమీనాబాద్ గ్రామంలో లబ్ధిదారులు తొగరు రజిత రమేష్, తొగరు కళ్యాణి రవికుమార్ ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను



నెరవేర్చలేదన్నారు. కేవలం ఆర్భాటాలు తప్ప చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గ్రామ ఉపసర్పంచ్ బండి హరీష్, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, వార్డు సభ్యుడు దయ్యాల రాజు, సింగర బోయిన కుమారస్వామి, మురహరి శంకర్, ఊరుగొండ సునీత వెంకన్న, సిద్దన మల్లేశం, బండి బాలరాజు, లింగస్వామి పాల్గొన్నారు.

# అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్న పోలీసు యంత్రాంగం

**చెన్నారావుపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

నిస్పక్షపాతంగా వ్యవహరించాల్సిన పోలీస్ యంత్రాంగం అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నాయని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు. మండల కేంద్రం చెన్నారావుపేటలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్ది పోలీసుల పనితీరుపై ఘాటుగా స్పందించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోలీసుల పనితీరు సరిగ్గా లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ



నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ శ్రేణులపై దాడులు చేస్తున్న ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. మండలంలో పోలీసుల అరాచకం రోజురోజుకు పెరిగిపోతుందన్నారు. మండలంలో సర్పంచ్ ఎన్నికల్లో నైతిక విజయం బిఆర్ఎస్‌దే అన్నారు. ఎమ్మెల్యే సొంత మండలం చెన్నారావుపేటలో మేయర్ మేజర్ గ్రామాలు బిఆర్ఎస్ గెలుచుకుంది న్నారు. ఎమ్మెల్యే ఉన్నప్పటికీ చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాల న్నారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమాలు తప్పవన్నా రు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్, అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి, అమ్మ రాజేష్, చింతకింది వంశీ, కుండే మల్లయ్య, మురహరి రవి, అనుమల కుమారస్వామి పాల్గొన్నారు.

# వనదేవతలను దర్శించుకున్న విద్యుత్ అధికారులు

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన నూతన సర్పంచులు**

**నల్లబెల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం వనదేవతలైన సమ్మక్క సారలమ్మలను విద్యుత్ శాఖ అధికారులతో పాటు నూతనంగా గెలుపొం దిన కొంత మంది సర్పంచులు దర్శించుకోవడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజు పల్లె శివారు మద్ది మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో విద్యుత్ శాఖ అధికారులు ఇటీవల ప్రభుత్వం ద్వారా విడుదలైన నిధులతో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటికి సంబంధించిన విద్యుత్ వైర్లు ట్రాన్స్ఫారాలను విద్యుత్ సిబ్బంది ఏర్పాటు చేయడంతో వాటిని



బుధవారం ( ఎన్పీడీసీఎల్ )విద్యుత్ శాఖ డైరెక్టర్ మోహన్ రావు. డిఈ. అర్జీ నాయక్. ఏడీఈ. జానకిరామ్. స్థానిక సర్పంచ్ ఎరుకల లలిత ప్రారంభించారు. ముందుగా మద్ది మేడారం జాతరకు చేరుకున్న అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించి సమ్మక్క సారలమ్మ లకు మొక్కులు సమర్పించారు. జాతర పూజారి దురిశెట్టి నాగరాజు కుటుంబ సభ్యులు. అధికారు లకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

-ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్పంచ్‌లు.....

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు కొంతమంది మండలంలోని నాగరాజు పల్లె శివారు మద్ది మేడారం జాతరలోని సమ్మక్క సారలమ్మ లకు ప్రత్యేక పూజలు నిర్వహించి వారి మొక్కులను సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎరుకల లలిత. బజ్జు తండా సర్పంచ్ జాటోత్ రవీందర్. గుండ్లపహాడ్ సర్పంచ్. కడదురి అనిత. ఆసరవెల్లి సర్పంచ్ కేలోతు రాజకుమార్. అరవయ్యపల్లి సర్పంచ్ మాలోతు రాంలాల్. గుండ్లపహాడ్ మాజీ సర్పంచ్ కడదురి కటయ్య. జాతర కమిటీ మాజీ చైర్మన్ చిట్యాల సీతారామరెడ్డి. స్థానికులు మామిండ్ల మోహన్ రెడ్డి. దేవాలయ పూజారి దురిశెట్టి నాగరాజు కుటుంబ సభ్యులు స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు

**నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

యూరియా సరఫరా విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయ అధికారి కే.అనురాధ అన్నారు. నర్సంపేట డివిజన్ వ్యవసాయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో, జిల్లాలో పంట సాగుకు అవసరమైన యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయని, పంటల విస్తీర్ణాలను దశలకు అనుకూలంగా అవి వివిధ పంపిణీ కేంద్రాల ద్వారా రైతులకు అందజేస్తామని, యూరియా సరఫరా విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురికాకూడదని, అధైర్య పడవద్దని తెలిపినారు. అలాగే, గ్రామ పంచాయతీల వారీగా రైతులకు పంట ఆరోగ్య దీపిక కార్డులలో నమోదు చేస్తూ టోకెన్లు అందించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అలాగే యూరియా పంపిణీ విషయంలో ప్రభుత్వం సూచించిన అన్ని నియమ నిబంధనలను పాటించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. అలాగే జిల్లా సహకార అధికారి, వరంగల్ నీరజ మాట్లాడుతూ యూరియా పంపిణీ కేంద్రాలలో, ప్రభుత్వం సూచించినటువంటి రైతుల సౌకర్యార్థం తాగునీరు టెంట్లు ఏర్పాటు చేస్తాము. అవసరం మేరకు సిబ్బందిని కేటాయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, నర్సంపేట కె. దామోదర్ రెడ్డి, డివిజన్లోని ఆరు మండలాల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**దుగ్గొండి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన దార కొమ్మాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఎలా మృతి చెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబానికి ఒక క్వింటా బియ్యం అందజేశారు. ఈ పరామర్శలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మట్ట స్వామి యాదవ్, మాజీ ఎంపీటీసీ మట్ట సుజాత రాజు, బుచ్చిరెడ్డి, గుడిపల్లి ధర్మారెడ్డి, మాదాసి సాంబయ్య, భరత్ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

పట్టణానికి చెందిన భయ్యా వెంకన్న గంగపుత్ర గత కొన్ని రోజుల క్రితం అకాలంగా మృతి చెందడంతో వారి ఆర్థిక పరిస్థితిని గమనించిన గంగపుత్ర సంఘ సభ్యులు తమకు తోచిన విధంగా విరాళాలు వేసి 56 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అధ్యక్షులు గుంటి సంజీవ వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అతని భార్య, పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎర్రబోయిన కిషన్,కోశాధికారి గుంటి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి అంకాల సుదర్శన్, మేదరబోయిన సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు మేదరబోయిన శ్రీనివాస్, పూస యాకాంబరం, అంకాల మల్లికార్జున్, సాంబయ్య, కేదారి,శ్రీనివాస్, అనుప్, రాందాస్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీలో నూతన సంవత్సర వేడుకలు



**నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

పట్టణంలోని అక్షర, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్లో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా డా.ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ట్రెజరర్ వనజలు హాజరై విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.రాజేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జీ.భవాని, జ్యోతి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దూడయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



**చెన్నారావుపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యం కారణంగా మృతిచెందిన పాపయ్యపేట గ్రామ పంచాయితీలో గత 35సంవత్సరాలు కారోబార్‌గా పని చేసిన కంచ దూడయ్య కుటుంబానికి 10,000/ పది రూపాయలు అతని కుమారులు కంచ అనిల్, ప్రవీణ్‌లకు చెన్నారావుపేట మండల కారోబార్ యూనియన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రాజు, వెంకటరెడ్డి, పాషా, పంతు,బాబు, యాకయ్య, ఐలయ్య, రాజేంద్రప్రసాద్, శ్యాం కుమార్, సురేష్, లింగ్య, నరేందర్, నవీన్, దేవ్ సింగ్, లక్ష్మీనారాయణ, రాజేందర్, వెంకన్న, కే రాజు, తిరుపతి, రమేష్, రవి, బోడ శ్రీనివాస్, నాయక్, బోడ ప్రవీణ్, చేలువేరు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పూర్తి చేసిన పనులను ప్రజలు గుర్తించాలి

భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

ప్రజలు పూర్తి చేసిన పనులు చూసినప్పుడే అభివృద్ధి తెలుస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని పెండింగ్ లో ఉన్న పనులు పూర్తయిన పనుల శంకుస్థాపనల పై మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాల్టీ కి ప్రభుత్వం 50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని కొన్ని చోట్ల పనులు పూర్తి చేయడం జరిగిందని పూర్తి చేసిన పనులకు శంకుశావనలకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న పనులను త్వరిత




గతిన పూర్తి చేసే విధంగా కాంట్రాక్టర్ల కు ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. కొంత మంది కాంట్రాక్టర్లు పనులు మొదలు పెట్టి సంవత్సరాలు గడుస్తున్న పూర్తి చేయడం లేదని అలాంటి కాంట్రాక్టర్ల కు 60 కింద నోటీసులు జారీ చేసి కాంట్రాక్ట్ రద్దు చేయాలని తెలిపారు. మున్సిపాల్టీ పరిధిలోని ప్రమాదకరంగా ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి మున్సిపాల్టీ ఆదాయం వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రత్యేక చర్యలు తీసుకొని ఆసుపత్రి ఆవారా వేయాలని, డ్రైనేజీ వ్యవస్థ ను మెరుగు పరచాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. అధికారులు సమన్వయంతో పని చేసి మున్సిపాల్టీ అభివృద్ధి కి చర్యలు చేపట్టాలని ప్రతి పనికి ఒక టైం లైన్ ను నిర్దేశించి ఒక అధికారిణి నియమించాలని నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయని కాంట్రాక్ ల పై చర్యలు తిసుకుంటమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు కేజీబీవీ విద్యార్థిని సంజన ఎంపిక

చిట్యాల, డిసెంబర్ 31 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల విద్యార్థిని కే సంజన ఎంపికైనట్లు పాఠశాల ఎస్ఓ సుమలత తెలిపారు. భూపాలపల్లి జిల్లా స్థాయిలో నిర్వహించిన గణిత ప్రతిభ పాటవ పోటీలో పదవ తరగతి కి చెందిన పి సంజన పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచినట్లు చెప్పారు. జనవరి 6న సిద్దిపేట జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి ప్రతిభ పాటల పోటీలకు సంజన ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఈ మేరకు విద్యార్థిని సంజనను ఎస్ ఓ సుమలత, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయినీలు అభినందిస్తూ, ప్రశంసలతో ముంచుతారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గౌడ సంఘం నేతలు

భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని ఎల్బీనగర్లో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన ఆరెల్లి నరేందర్ గౌడ్ కుటుంబాన్ని బుధవారం తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ పరామర్శించారు. భూపాలపల్లి పట్టణకేంద్రంలోని ఆరెల్లి నరేందర్ గౌడ్ జర్నలిస్టుగా, తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. కాగా ఇటీవలే అనారోగ్యానికి గురై మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరేందర్ గౌడ్ మృతి గౌడ సంఘానికి తీరని లోటు అని అన్నారు. అందరితో కలుపుగోలుగా ఉంటూ, మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించిన నరేందర్ అనారోగ్యానికి గురై మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు కంకటి రాజవీరు గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా కార్యదర్శి మామిండ్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు తడక సుధాకర్ గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల రాజబాబు గౌడ్, జిల్లా నాయకులు కె.వి అశోక్ గౌడ్, జక్క రమేష్ గౌడ్, ఉయ్యాల సందీప్ గౌడ్, శరత్ గౌడ్, మామిండ్ల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు సిబ్బందికి, న్యాయవాదులకు మరియు జిల్లా ప్రజలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్. రమేష్ బాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బార్ అసోసియేషన్, కోర్టు సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో కొత్త సంవత్సరంలో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, ఉపాధ్యక్షులు బల్లా మహేందర్, ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పుప్పాల శ్రీనివాస్, అడిషనల్ పి.పి. ఎం.డి. రఫీక్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇందారపు శివకుమార్, మంగళంపల్లి రాజ్ కుమార్, రత్నం కిరణ్, ప్రియాంక, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారుల కమిటీ ఎన్నిక

మొగుళ్లపల్లి, డిసెంబర్31, ప్రభాత వార్త:



మండల కేంద్రంలో తహసిల్దార్ మరియు గిర్దావర్ ఆధ్వర్యంలో మొగుళ్లపల్లి మండలం యొక్క జిపిఓ (గ్రామ పాలన ఆఫీసర్స్)కమిటీని ఎన్నుకోవడం జరిగినది, అధ్యక్షులుగా మేదరి భద్రయ్య, ఉపాధ్యక్షులుగా గిద్దెమారి మణెమ్మ, ప్రధాన కార్యదర్శి సట్ల నరేష్, కోశాధికారి, నాలిక రవి, గౌరవ అధ్యక్షులు కూరపాటి రవీందర్, కార్యవర్గ సభ్యులు ఎలగొండ రాజు, మేకల శైలజ, దసారపు వసంత ఎన్నికైయ్యారు.

## నూతన వే బ్రిడ్జిని ప్రారంభించిన సింగరేణి జిఎం

భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓసిపి త్రీ ప్రాజెక్టు లో బుధవారం వే బ్రిడ్జిని జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ ఇంచార్జ్ వైస్ ప్రెసిడెంట్ బొడ్డు అశోక్, ఎస్ ఓ టు జిఎం కవీంద్ర, నాయకులు చెల్పూరి సదయ్య, శంకర్, ఇన్స్పెక్టర్ సురేష్, క్రాంతికుమార్, పిట్ సెక్రటరీ హరికృష్ణ, సంగం శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు సల్లూరి రాము, బేరి రాజయ్య, టెంపుల్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## తేనెటీగల పెంపకం పై అవగాహన శిక్షణ కార్యక్రమం

భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

భూపాలపల్లి జిల్లా ఇల్లందు క్లబ్ హౌస్‌లో, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ. సునీల్ కుమార్ మరియు సింగరేణి సంస్థ ఏ ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి పోచ మల్లూ ఆధ్వర్యంలో గడ్డిగానిపల్లి మరియు పరిసర గ్రామాల రైతులకు "తేనెటీగల పెంపకం పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం" నిర్వహించబడింది. కరీంనగర్ నుండి శ్రీ నాచురల్ తేనే సంస్థకు చెందిన సంజనా శిక్షకురాలిగా హాజరై, రైతులకు తేనెటీగల పెంపకంలో అనుసరించాల్సిన దశలు, పరిశుభ్రత, పెట్టె పద్ధతులు, నిర్వహణ, యాజమాన్యంలో చేపట్టే వివిధ రకాల పనులు గురించి విపులంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ. సునీల్ కుమార్ మాట్లాడుతూ!!ఉద్యాన శాఖ ద్వారా రైతులకు తేనెటీగల పెంపకం పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, అలాగే తేనెటీగల పెంపకానికి అందించే ప్రోత్సాహకాలు, రాయితీలు, ఉపకరణాల సహాయం వంటి వివరాలను రైతులకు తెలియజేశారు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాడి బాపూరావు, మహదేవ్‌పూర్ ఉద్యాన శాఖ అధికారి వై. మనీ, రైతులు సాంబయ్య, సంజీవ్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## కథాసంకలనం పాఠశాల విద్యార్థులచే ఆవిష్కరణ

భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి జియం ఆఫీస్ లో పర్సనల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న కావూరి మారుతి 'కుక్క పిల్ల కోడిపిల్ల' అను పిల్లల కథల పుస్తకాన్ని ప్రచురించారు. ఆ పుస్తకాన్ని భూపాలపల్లి సింగరేణి కాలరీస్ హైస్కూలు విద్యార్థులు ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూఫస్ రాణి పరిచయం చేశారు. ఈ సంకలనం లో పిల్లలకే కాక పెద్దలకూ ఉపయోగపడే కథలు వంద ఉన్నాయి. ఈ కథల ద్వారా మనకు ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా యుక్తిగా ఎలా ఎదుర్కోవాలి అనే విషయాన్ని సరళంగా పిల్లలకు అర్థమయ్యేలా రచయిత తెలిపారు. కాబట్టి ఈ కథలు చదివి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పౌరులుగా బాధ్యతగా బతకాలని తెలుసుకుంటారని అన్నారు.



# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు కృత్రిమకాళ్ల అమరిక

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:

మహబూబాబాద్ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు కృత్రిమకాళ్లు అమర్చారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని స్థానిక వికాస్ కళాశాలలో క్లబ్ అధ్యక్షుడు వేమిశెట్టి కిషోర్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంటక్, ఖమ్మ రోటరీక్లబ్ సెక్రటరీ దొడ్డపనేని సాంబశివరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ రోటరీక్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. అమెరికాలోని ఏకం స్వచ్ఛంద సేవాసంస్థ సౌజన్యంతో ఖమ్మం రోటరీక్లబ్ సహకారంతో



కృత్రిమకాళ్లు అమర్చడం గొప్ప విషయం అన్నారు. తద్వారా ఒకరి సహాయం లేకుండా ఆత్మగౌరవంతో జీవిస్తారన్నారు. 41మంది నిరుపేద దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత రోటరీక్లబ్‌దే అనాననరు. విదనయ, వైద్య, విద్యార్థి, రైతులు, దివ్యాంగాలు లాంటి అన్ని వర్గాలకు రోటరీక్లబ్ సేవలందిస్తుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రోటరీక్లబ్ సభ్యులు మాలే నాగేశ్వర్‌రావు, వద్దుల సురేందర్‌రెడ్డి, బిక్కి వెంకటేశ్వర్లు, తోర్నాల నగేష్‌కుమార్, సెక్రటరీ జంగాల విజయ్, ట్రెజరర్ శంతన్ రామరాజు, సీనియర్ రొటెరియన్లు గిరిధర్ గుప్తా, నాగేందర్, మహిపాల్, రమేష్, మోహన్‌రెడ్డి, బొల్లం శ్రీనివాస్, సురేష్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, కృత్రిమకాళ్ల సాంకేతిక నిపుణులు గణపతిరావు, పవన్‌కుమార్, లింగరాజు, నగేష్, దివ్యాంగులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ డిడి

బయ్యారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటి డైరెక్టర్ దేశి రాంనాయక్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఇర్సులాపురం పే యూనిట్ పరిధిలోని వివిధ జీపిఎస్ పాఠశాలలను, ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 60రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పదోవ తరగతి విద్యార్థులతో మాట్లాడి మెరుగైన ఫలితాలు సాదించాలని సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడంతో పాటు పాఠశాల ప్రాంగాణాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు డాక్టర్ బి.శోభన్‌బాబు, డిప్యూటి వార్డెన్ లాలయ్య, హీరాసింగ్, శ్రీను, వీరు, కాంతారావు, వాలు, తులసీదాస్, రాఘువులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పూర్వ విద్యార్థులకు సన్మానం

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:



మహబూబాబాద్ శ్రీచైతన్య స్కూల్‌లో చదివిన పూర్వ విద్యార్థులు వశిష్ట్, సాయికీర్తన, ప్రణీతలు ఐఐటి, ఎంబిబిఎస్‌లో సీట్లు సాదించిన సందర్భంగా పాఠశాలలో బుధవారం విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించినట్లు ప్రిన్సిపల్ మధార్ తెలిపారు. ప్రతి వ్యక్తిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుందని ఆ దిశగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులు మధు, వేణు, బిచ్చలతో పాటు కృష్ణారావు, నరేష్, మల్లేశం, సుధాకర్, ఉపాద్యాయులు మురళి, లక్ష్మినారాయణ, పృద్వి, షకీరా, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులను, ఉపాద్యాయ సిబ్బందిని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, రాష్ట్ర కోఆర్డినేటర్ జయరాజు తదితరులు విద్యార్థులను అభినందించారు.

## సమగ్ర ఎరువుల కార్డు ద్వారానే ఎరువుల పంపిణీ

బయ్యారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:



సమగ్ర ఎరువుల యాజమాన్య కార్డుల ద్వారానే ఎరువుల పంపిణీ జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో డిపిఆర్‌ఓ రాజేంద్రప్రసాద్‌తో కలసి మాట్లాడుతూ రైతులకు కావాల్సిన యూరియా ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతుందని రైతులు ఎవరు అధైర్యపడవద్దని పంటలకు కావాల్సిన సమయంలో కావాల్సిన ఎరువులు రైతు కార్డుల ద్వారా పంపిణీ చేస్తామని తెలిపారు. రైతులు అధైర్య పడకుండా తమ పంటసాగు పనులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగరాజు, ఎంపిడివో దీపిక, ఏవో రాజు, ఎస్సై తిరుపతి, ఏఈవోలు ఫయాజ్, నాగరాజు, తేజస్విని రైతులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ రాయల శాంత మరణం బాధాకరం

గార్ల, డిసెంబర్ 31, ప్రభాతవార్త:

మండలకేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన ఆశా వర్కర్ రాయల శాంత పిన్నవయసులో మరణించడం బాధాకరం అని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. తాను విశాఖపట్నంలో జరిగే సిఐటియు ఆల్ ఇండియా మహాసభలో పాల్గొన్నందున శాంత అంత్యక్రియలకు పాల్గొనలేకపోవడం బాధాకరం అని చింతిస్తున్నట్లు తెలిపారు. శాంత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ప్రకటించారు.

## యూరియా గురించి రైతులు ఆందోళన చెందవద్దు

గార్ల, డిసెంబర్ 31, ప్రభాతవార్త:



యూరియా గురించి రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని మండల ప్రత్యేక అధికారి శ్రీ హరిప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయన్నారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు నిరంతరం సమీక్షిస్తూ మండలాలకు కావాల్సిన యూరియాను పంపించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత యాసంగి అవసరాలకు ఇండెంట్ పంపడం జరిగిందని వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు సమన్వయంతో యూరియా పంపిణీ జరుగుతుందని తెలిపారు. రైతులకు అవసరానికి తగట్టుగానే యూరియా కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా ప్రతి రోజు యూరియా అవసరాలకు సొసైటి, ఆగ్రోరైతు సేవా కేంద్రాలకు ఇండెంట్ పెట్టడం జరుగుతుందన్నారు.

## మొక్కజొన్న పంటలో జీవ ఎరువుల వాడకంపై అవగాహన

గార్ల, డిసెంబర్ 31, ప్రభాతవార్త:



మొక్కజోన్న పంటలో జీవ ఎరువుల వాడకంపై బుధవారం మండల వ్యవసాయ అధికారి రామారావు క్షేత్ర పర్యటన నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులకు బదులుగా ఎన్‌పికె జీవన ఎరువులు, పిఎస్‌బి వాడడం ద్వారా భూమి గుల్లబారి నీటి నిల్వ సామర్థ్యం పెరుగడం, కాండం దృఢంగా మారి వేరు వ్యవస్థ భాగా అభివృద్ధి చెందడంతో పాటుగా తక్కువ పెట్టుబడితో ఆరోగ్యవంతమైన పంట సాద్యమవుతుందన్నారు. తద్వారా రైతులు రసాయన ఎరువులు మితంగా వాడాలని వాటి బదులు జీవన ఎరువులు విరిగా వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్యా, రాజ్యలక్ష్మి, పూజిత, లింగాల ఉమేష్, ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడల్లో కాంస్యపతకం సాదించిన సుకృతకు ఎస్పి అభినందనలు

మహబూబాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:



69వ జాతీయ పాఠశాల క్రీడల్లో కాంస్య పతకం సాదించిన దసరాపు సుకృతను మహబూబాబాద్ జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ అభినందించారు. ఈ నెల 22 నుండి 25వరకు మహారాష్ట్రలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో జరిగిన క్రీడల్లో జిల్లా ఎస్పి సిసి దసరాపు చంద్రకాంత్ కుమార్తె సుకృత పతకం సాదించి రాష్ట్రానికి గౌరవాన్ని తీసుకొచ్చిందని అన్నారు. చిన్న వయసులోనే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకొని క్రమశిక్షణతో సాధన చేస్తే గొప్ప విజయాలు సాదించవచ్చన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ విజయాలు సాదించాలని ఎస్పి ఆకాంక్షించారు.

## గ్రామాల చైతన్యంలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల పాత్ర కీలకం

-ఎంపిడివో దీపిక

బయ్యారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:

బయ్యారం జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థుల శీతాకాల శిభిరాన్ని ఎంపిడివో దీపిక బుధ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక సేవలో జాతీయ సేవాపథకం వాలంటీర్లు ముందుండాలన్నారు. మండలంలోని బాలాజిపేట పంచాయతీ పరిసర ప్రాంతాల్లో వాలంటీర్లు పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రపరిచారు.



ఈ సందర్భంగా తహశీల్దారు నాగరాజు మాట్లాడుతూ గ్రామాల చైతన్యంలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల పాత్ర కీలకమని అన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా విద్యార్థుల్లో సేవా దృక్పథం పెరుగుతుందని సిఐ రవికుమార్ తెలిపారు. జాతీయ సేవా పథకం శీతాకాలం శిభిరాలు ప్రారంభమైయ్యాయని వారం రోజుల పాటు వాలంటీర్లు పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఏబిఎన్ రాజు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, ఎన్‌ఎస్‌ఎస్ పిఓ సంతోష్, సర్పంచ్ పార్వతి, పంచాయతీ సెక్రటరీ, వార్డు సభ్యులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటరీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏఈని బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదు

మహబూబాబాద్ క్రైమ్, ప్రభాతవార్త:

మహబూబాబాద్ పట్టణంలోని విద్యుత్ శాఖ ఏఈని దుర్భాశలాడి విదులకు ఆటంకం కలిగించిన ఘటనలో ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి బుధవారం తెలిపారు. వారి కథనం ప్రకారం గుగులోతు సరోజా అనే వినియోగదారుని పేరుపై ఇంటి విద్యుత్ కనెక్షన్ కోసం ధరఖాస్తు రాగా వారి ఇంటికి లైన్ దూరంగా ఉండడం వలన ఇంచార్జ్ ఏఈ అంచనా వేసి ఈ నెల 16న రూ.2,21,478/- లకు డిమాండ్ నోటీస్ ఇచ్చారు. ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భీమానాయక్ డిమాండ్ నోటీస్ ప్రకారం డబ్బు చెల్లించకుండా హైమాగార్డెన్ నుండి అక్రమంగా లైన్ తీసుకోవాలని ఇంచార్జ్ ఏఈపై ఒత్తిడి చేయగా హైమాగార్డెన్ నివాసితులు ఒప్పుకోకపోవడంతో వారు వ్రాతపూర్వకంగా అంగీకరించి ఇవ్వాలని కోరగా ఆగ్రహించిన భీమానాయక్, అతని కుమారులు ఇంచార్జ్ ఎఈతో దురుసుగా ప్రవర్తించి విదులను అడ్డుకున్నారన్నారు. అట్టి విషయంపై ఏఈ ధరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# గ్రామపంచాయతీ జిపిఓపై చర్యలు తీసుకోవాలి

## సర్పంచ్ తూర్పాటి శంకర్

నెల్లికుదురు,డిసెంబర్ 31, ప్రభాతవార్త

నేను ఎస్సీ సర్పంచ్‌ని ఐనందుకే నన్ను అవమానపర్చేలా మేచరాజుపల్లి జిపిఓ ప్రవర్తిస్తున్నాడని,తక్షణమే అధికారులు జిపిఓపై చర్యలు తీసుకోవాలని మేచరాజుపల్లి సర్పంచ్ తూర్పాటి శంకర్ డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలో 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ....తాము ఎస్సీ రిజర్వేషన్‌పై మేచరాజుపల్లి గ్రామసర్పంచ్‌గా ప్రజల అశీర్వాధంతో గెలిచి ప్రభుత్వ ఉత్తర్వూల మేరకు డిసెంబర్ 22నుండి సర్పంచ్‌గా బాద్యతలు చేపడుతున్న విషయం తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న ప్రక్రియే.కానీ మేచరాజుపల్లి గ్రామంలో మాత్రం అందుకు బిన్నంగా జిపిఓ వ్యవహారిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామానికి 7కళ్యాణలక్ష్మి చెక్కులు మంజూరికాగా అందులో 2 నేరుగా ఎమ్మెల్యే నుండి లబ్దిదారులు తెచ్చుకున్నారని,ఇవి పోగా మిగిలిన 5 కళ్యాణలక్ష్మి చెక్కులను గ్రామంలోని లబ్దిదారులకు ఈ నెల 30న లబ్దిదారులకు గ్రామపంచాయతీ వద్ద పంపిణీ చేద్దామని సర్పంచ్‌గా నన్ను,ఉపసర్పంచ్,వార్డు సభ్యులకు ఈ నెల 29న జిపిఓ సమాచారం ఇచ్చారన్నారు.ఈ క్రమంలో మేము దూరంగా ఉన్నటువంట (హైద్రాబాద్)లబ్దిదారులకు తెలియచేయడంతో లబ్దిదారులు,మిగితా లబ్దిదారులు 30న గ్రామపంచాయతీకి వచ్చారన్నారు. ఇదిఇలా



ఉంటే...సర్పంచ్ చేతుల మీదుగా అప్పటివరకు పంపిణీ చేద్దామని మాట్లాడిన జిపిఓ గోపిసింగ్ మాటమార్చి ఇప్పుడు కాదు, తరువాత ఇద్దామని,చెక్కులు తహాశీల్దార్ వద్ద ఉన్నాయని,ఎమ్మెల్యే వచ్చి ఇస్తాడని మాట్లాడటం సర్పంచ్‌గా నన్ను అవమాన పర్చుడంగా నేను భావిస్తున్నాని,నేను ఎస్సీ సర్పంచినైనందుకే నాచే చెక్కులు ఇప్పించెందుకు ఇష్టంలేక ఇలా ప్రవర్తిస్తు న్నాడని ఆరోపించారు.ఈ విషయంలో జిపిఓపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్డీఓతోపాటు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# తొర్రూరు వార్త

## రోగులకు పండ్ల పంపిణీ

నెల్లికుదురు,డిసెంబర్ 31, ప్రభాతవార్త



డిసెంబర్ 31న, మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు జన్మధినంను పురస్కరించుకుని మండల కేంద్రంలోని రోగులకు పండ్లను పంపిణీ చేసినట్లు నెల్లికుదురు గ్రామశాఖ కాంగ్రేస్‌పార్టీ అద్యక్షులు రత్నపురం యాకయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మంచాల వెంకటేశ్వర్లు,పార్టీ సీనియర్ నాయకులు గడ్డం అరుణ్‌కుమార్,చట్ల యాకయ్య,2వ వార్డు సభ్యులు ఆకుల రమాదేవినర్సయ్య,8వ వార్డు సభ్యులు ఉపేందర్,9వ వార్డు సభ్యులు ఎచ్ కృష్ణ,మైనార్టీ సెల్ అద్యక్షులు అజ్గర్‌అలీ,గ్రామ పార్టీ ఉపాదనయక్షులు ఆకుల కొంరెల్లీ తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ సర్పంచ్...

### నైనాల గ్రామంలో తప్పిన అగ్నిప్రమాధం

### అప్రమత్తమై మంటలార్పిన సర్పంచ్ సంధ్యరమేష్

### అభినందిస్తున్న గ్రామప్రజలు

నెల్లికుదురు,డిసెంబర్ 31, ప్రభాతవార్త



మండలంలోని నైనాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రమాధవశాత్తు అకస్మాత్తుగా రాత్రి సమయంలో మంటలు వస్తుండగా గమనించిన 5వ వార్డు సభ్యులు బొడ్డు విజయ్ కుమార్ వెంటనే సమాచారాన్ని గ్రామసర్పంచ్ సంధ్యరమేష్‌కు చేరవేయడంతో అప్రమత్తమైన సర్పంచ్ మంటలార్పె ప్రయత్నంలో బాగంగా జిపి ట్యాంక్‌తో నీళ్ళు తెప్పించి మంటలను అదుపులోకి తేవడానికి స్వయంగా రంగంలోకి దిగ మంటలనుండి ఎస్సీ కాలనీ కాపాడుకోవడంతో సఫలీకృతం కావడంతో గ్రామప్రజలు అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంధ్యరమేష్ మాట్లాడుతూ...తమకు సమాచారం ఇవ్వడం కీలకమైందని సమాచారాన్ని అందించిన బొడ్డు విజయ్ కుమార్,మంటలార్పడంలో సహకరించి తీవ్రంగా శ్రమించిన మురళీ,మయ్య మదు,బొడ్డు వెంకటేష్,బొడ్డు రమేష్,మయ్య కళ్యాణి,బొడ్డు రజిత,జిపి సిబ్బందిని గ్రామప్రజల పక్షాన అభినందిస్తున్నామని తెలిపారు.

## గంజాయి సాగు చేస్తున్న నిందితుడు అరెస్ట్

### సిఐ జి గణేష్

నరసింహుల పేట డిసెంబర్ 31 ప్రభాతవార్త



మండలంలోని పకీర తండ గ్రామంలో నేతావాత్ రూపుల వ్యవసాయ భూమిలో గంజాయిని పెంచుతున్నారని సమాచారం మేరకు స్థానిక ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి నిందితున్ని అరెస్టు చేసినట్లు తోరూర్ సిఐ గణేష్ తెలిపారు బుధవారం మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ నిందితుడు రూపుల తన వ్యవసాయ భూములో గంజాయి సాగు చేస్తున్నారని సమాచారం మేరకు దాడులు నిర్వహించగా సాగు చేస్తున్న 200 మొక్కలను సాధనం చేసుకొని అట్టి మొక్కలను పీకేసి కాల్చివేసి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు ఇట్టి కేసులో ప్రతిభ కనబరిచిన ఎస్సై సురేష్ సిబ్బందిని సీఐ అభినందించి ఎవరైనా చట్ట వ్యతిరేకంగా గంజాయి సాగు చేసిన గంజాయి అక్రమ కొనుగోలు అమ్మకం చేసిన అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తప్పు అని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది బాలాజీ రమేష్ సింగ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ తమ్మడపల్లి కుమార్‌కు ఘన సన్మానం

### సర్పంచ్, ఉపసర్పంచ్‌ను అభినందించిన

### ఇనుగుర్తి విశ్వబ్రాహ్మణ సంఘం

ఇనుగుర్తి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:



ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ గా అధిక మెజారిటీతో విజయం సాధించిన తమ్మడపల్లి కుమార్, ఉపసర్పంచ్ గా ఎన్నికైన సత్తూరి యాదగిరి లను బుధవారం నాడు ఇనుగుర్తి విశ్వబ్రాహ్మణ సంఘం అద్యక్షుడు బోల్లోజు ప్రభాకరాచారి, కార్యవర్గం ఆధ్వర్యంలో స్తానిక పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి స్వామి వారి దేవాలయంలో ఘనంగా సన్మానించారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి స్వామి వారి ఆలయ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ ను కోరారు. సర్పంచ్ కూడా తప్పకుండా ఆలయ అభివృద్ధి చేస్తానని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. కమిటీ ఉపాధ్యక్షులు తుమ్మనపల్లి పూర్ణాచారి, కోశాధికారి కాయితోజు ఉమేష్, ప్రధాన కార్యదర్శి అక్కర హరీష్, సభ్యులు జనగాం రాజు, బోలోజు శ్రీనివాస్ చారి, కాయితోజు ఉప్పలయ్య, కాయితోజు జగన్మోహన చారి, సొల్లేటి సదయ్య, కాయితోజు రాజు, బొల్లోజు చంద్రయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నర్సింహులపేట డిసెంబర్ 31 ప్రభాతవార్త



మండల కేంద్రంలో స్థానిక ఉన్నత పాఠశాలలో బుధవారం టి పి టి ఎఫ్ నూతన క్యాలెండర్ను మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి మండల అధ్యక్షులు క్రాంతి కుమార్ జిల్లా కౌన్సిల్ మెంబర్ వేణుగోపాల్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ మురళీధర్ శేఖర్ మంగిలాల్ మోహన్ బాలాజీ సురేష్ రవి నాగరాజు వర కుమార్ లింగరాజు రాగిణి నాగుల్ సుజాత సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ సంకీర్త్ ను కలిసిన జిల్లా మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మెన్

భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త



నూతనంగా విచ్చేసిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సంకీర్త్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండ్ర యువసేన నాయకులు శ్రీకాంత్ పటేల్ ,రాజు మరియు తదితరులు పాల్గొన్నారు

## ఎంపి నిధులతో సిసి రోడ్డుపనులు ప్రారంభం

### సర్పంచ్ యాసం సంధ్యరమేష్

నెల్లికుదురు,డిసెంబర్ 31, ప్రభాతవార్త



మండలంలోని నైనాల గ్రామంలో మహాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ నిధులు రూ.1కోటి50లక్షలతో గ్రామంలో మూడు సిసిరోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు గ్రామసర్పంచ్ యాసం సంధ్యరమేష్ తెలిపారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. సిసి రొడ్డు నిర్మాణపనులను స్దానిక ఉపసర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్‌తో పాటు గ్రామపెద్దలతో కలిసి పనులను ప్రారంభించామన్నారు.నిదులు మంజూరి చేసిన ఎంపి బలరాంనాయక్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామని, గ్రామంలో సిసిరొడ్లు తేవడానికి కృషిచేసిన పెద్దలు నాయిని శ్రీపాల్‌రెడ్డికి, ఎరుమాండ్ల జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఇకముందు పార్టీల కతీతంగా గ్రామం అభివృద్ధికి సహాకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి నంగునూరి ఉత్తరమ్మ,గ్రామస్తులు నిమ్మకంటి యాదగిరి,పెరుమాండ్ల సోమక్క,ఎండి సమీనా,చిర్ర విజయకుమార్,పూజారి సత్యం,మాచర్ల ఎల్లమ్మ,చట్ల కృష్ణ,కారోబార్ ఉడుత యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం ప్రతిరోజు పోషకాహారం అందించాలి

### సర్పంచి రఘు

నరసింహుల పేట డిసెంబర్ 31 ప్రభాతవార్త



మెనూ ప్రకారం ప్రతి అంగన్వాడి చిన్నారులకు బాలింతలకు గర్భిణులకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని సర్పంచ్ రఘు అంగన్వాడి సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రామకృష్ణ భాస్కర్ వెంకన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయన సంకల్పం ఆదర్శ గ్రామానికి తొలి అడుగు

.కలెక్టర్ సహకారం కోరిన సర్పంచ్... గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ జీతం త్యాగం..

.హన్మకొండ బ్యూరో.డిసెంబర్ 31.(ప్రభాత వార్త)

ఉన్న ఊరు, కన్నా తల్లి కి మించింది ఏది ఉండదు అని అంటారు. అది నిజం చేయడానికి ఒక మహానుభావుడు పూనుకున్నాడు.తను పుట్టి పెరిగిన ఊరును, అక్కడి ప్రజలను, గ్రామాన్ని బాగుచేయాలని కంకణం కట్టుకున్నాడు. ఉత్తమ గ్రామ పంచాయితీగా, ఆదర్శ గ్రామంగా చేయాలన్నదే ఆయన ఆలోచన. అందులో మొదటి అడుగు సఫలీకృతం అయ్యాడు. తన ఊరు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా తన మనిషిని గెలిపించుకొని హన్మకొండ జిల్లాలోనే శభాష్ అనే విదంగా ఎన్నికలో తన మార్క్ చూపెట్టాడు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో హన్మకొండ జిల్లా, బీమాదేవురాపెల్లి మండల్, రంగయ్య పెల్లి లో రజితను నిలపెట్టి గెలించించిన విషయం విధితమే. ఒక్క రూపాయి తీసు కోకుండ రజితకు ఓటు వేసి గెలిపిస్తే నేను గ్రామానికి బతుకమ్మ అట కోసం ఒక్క ఎకరం స్థలం కొని ఇస్తా నని చెప్పి అదే మాట నిజం చేసాడు. రంగయ్య పెల్లి గ్రామమ్ ప్రజలు ఒక్క రూపాయి ఓట్ల కోసం తీసుకోకుండా రజితకు ఓటు వేసి గెలిపించారు. వెంటనే 30లక్షల రూపాయలతో ఒక ఎకరం స్థలం కొని గ్రామానికి గిఫ్ట్ గా ఇచ్చారు.ఎంత సంపాదించిన ఉన్న ఊరు ను బాగు చేసుకోవాలని తను తీసుకున్న నిర్ణయం జిల్లా ప్రముఖులు, మేధావులు, అభినందనలు తెలుపుతున్నారు. నా ఊరు గురించి నాల్గురు మాట్లాడుకోవాలి..... ఎల్. తిరుపతి రెడ్డి.ఎల్ టీ ర్ (లైఫ్ సైన్స్)మేనేజంగ్ డైరెక్టర్.నా ఊరు గురించి జిల్లా, రాష్టం మొత్తం గొప్పగా చెప్పుకోవాలి అని పునుకున్న తిరుపతి రెడ్డి ని ఇటు గ్రామ ప్రజలు, అటు మండలం ప్రజలు అభినందిస్తున్నారు.తిరుపతి రెడ్డి కి అవకాశం ఉన్న తను పోటీ చేయకుండా గ్రామం లో ఉండే ఒక యు ట్యూబర్ ను సెలక్ట్ చేసి ఆమెను గెలిపించాడు.తిరుపతి రెడ్డి వార్త ప్రతినిధి తో మాట్లాడు తుగత 7 సంవత్స రాలనుండి తన గ్రామనికి తనకీ తోచిన విదంగా సహాయం చేసినట్లు తెలిపారు.పోచమ్మ గుడి మొదలు కొని గ్రామం లో సీసీ టీవీ కెమెరా లు, గ్రామంలో ఇంటర్ రోడ్స్ ,తదితర కార్యక్రమం చేసినట్లు వివరించారు.ప్రస్తుతం తన గ్రమన్ని ఆదర్శ గ్రామం గా తీర్చి దిద్దటానికి పునుకున్నట్లు తెలిపారు.మొదట బతుకమ్మ అట కొసం ఒక ఎకరా స్థలం 30లక్షలు పెట్టి కొన్నట్లు తెలిపారు. అందులో సెంటర్ లైటింగ్, చుట్టూ కాంపౌండ్ తదితర పనులు చేయనున్నారు.మొదట బెల్ట్ షాప్ లేకుండా చేయడం, బహిరంగ మల మూత్ర విసర్జన చేయకుండా చేస్తాను అన్నారు. గ్రామం లో పచ్చ దానం కోసం గ్రామం అంతా చెట్లు పెట్టనున్నట్లు తెలిపారు.తను చేయపోయే పలు కార్యక్రమం లు బుధవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కు కలిసి వివరించారు.గ్రామ అభివృద్ధికి తన సహకారం ఉంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# 13 మంది పోలీస్ అధికారులకు పతకాలు





హన్మకొండ బ్యూరో.డిసెంబర్ 31.(ప్రభాత వార్త)

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉత్తమ సేవలందించిన పోలీసు అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పతకాలను ప్రకటించింది. టాస్క్ ఫోర్స్ ఏసిపి గా విధులు నిర్వహిస్తున్న మధుసూదన్ కు మహోన్నత సేవా పతకాన్ని ప్రకటించగా, క్రైమ్ ఏసిపి సదయ్య,ఏ. ఎస్.ఐ వేణుగోపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ కు ఉత్తమ సేవా పతకాలకు ఎంపిక కాగా, సేవా పతకాలకు మరో తొమ్మిది మంది అధికారులు ఎంపికైనారు. ఎంపికైన వారిలో ఎస్. ఐ కనక చంద్రం,ఏ. ఎస్. ఐలు జయదేవ్,పాపయ్య, చేరాలు,అర్జున్,హెడ్ కానిస్టేబుళ్ళు అమీర్ పాషా,నర్సి ంగరావు,శ్యామ్ సుందర్ రెడ్డి,స్వర్ణ లత వున్నారు. ఈ సందర్భంగా పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులను సీపీ సన్ ప్రీత్ సింగ్ అభినందనలు తెలిపారు.

## యూరియా పంపిణిని పరిశీలించిన ఎడిఎ

గూడూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త

గూడూరు పిఏసిఎస్‌లో బుధవారం చేపట్టిన యూరియా పంపిణి ప్రక్రియను ఎడిఎ శ్రీనివాసరావు పరిశీలించారు. యూరియా కొనుగోలుకు సంబంధించి వ్యవసాయశాఖ అమలులోకి తెచ్చిన యాప్ సాంకేతిక కారణాల వల్ల ఉపయోగంలోకి రాకపోవడంతో పాత పద్దతిలోనే యూరియా పంపిణికి అధికారులు చర్యలు చేపట్టారు. డిసెంబర్ 30న యాప్ ఉపయోగంలోకి వస్తుందని అధికారులు చెప్పినప్పటికీ యాప్ పని చేయకపోవడంతో యూరియా కోసం మంగళవారం వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన రైతులు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. నేరుగా యూరియా పంపిణి చేయాలంటూ డిమాండ్ చేసారు. పోలీసు అధికారుల జోక్యంతో గొడవ సద్దుమణగగా బుధవారం నుండి గ్రామాల వారీగా యూరియా పంపిణికి అధికారులు నిర్ణయించినమేరకు ఆ దిశగా చర్యలు చేపట్టారు. గూడూరు పిఏసిఎస్‌లో ఉన్న యూరియా స్టాక్‌ను రైతులకు పంపిణి జరుగుతున్న



సమయంలో అక్కడికి చేరుకున్న ఎడిఎ ఆ సమయంలో పిఏసిఎస్‌లో అందుబాటులో ఉన్న యూరియా స్టాక్‌ను పరిశీలించారు. రైతులతో మాట్లాడి యూరియా కోసం ఆందోళన చెందాల్సి న పని లేదని చెప్పారు. మక్క పంట సాగు ఆధారాలతో వచ్చి రైతులు యూరియాను కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. ఆయన వెంట ఎఓ అబ్దుల్ మాలిక్ ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ శౌర్య పథకం అందుకున్న డిఎస్పి రవీందర్

ఘనంగా అభినందించిన ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్,ఐపిఎస్.

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త.

ములుగు జిల్లా డీఎస్పీ ఎన్. రవీందర్ కి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన శౌర్య పథకంను ప్రదానం చేసింది. తన సేవా కాలంలో చూపిన అసాధారణ ధైర్యసాహసాలు, కర్తవ్యనిష్ఠకు గాను ఈ పురస్కారం అందించబడింది.ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పి సుధీర్ రామనాథ్ కేకాన్ ఐపీఎస్ డీఎస్పీ ఎన్. రవీందర్ ని ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం డిఎస్పి రవీందర్ పని చేసిన కఠినమైన అటవీ ప్రాంతాల్లో మావోయిస్టు నిరోధక చర్యల్లో చేసిన కృషికి, వరద సహాయక చర్యల్లో, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తు నిర్వహణలో, గ్రామపంచాయతీ ఎన్నికలు మరియు మేడారం మహాజాతర నిర్వహణలో డీఎస్పీ రవీందర్ చూపిన ధైర్యం, సమర్థత ప్రశంసనీయమని ఎస్పీ పేర్కొన్నారు.ఇలాంటి అధికారులు జిల్లా పోలీస్ విభాగానికి గర్వకారణమని,యువ పోలీస్ అధికారులకు ఆదర్శంగా నిలుస్తారని ఎస్పీ తెలిపారు.






# మల్లన్న ఆలయ అభివృద్ధికి కేంద్ర మంత్రికి వినతి



ఐనవోలు,ప్రభాతవార్తాకతీయుల

పుట్టకోటపై స్వ యంబు వెలసిన శ్రీ మల్లికార్జు న స్వామి వారి పాదాల గుడి అభివృద్ధి కోసం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు ఆలయ మాజీ డైరెక్టర్ సోనబోయిన సతీష్ వినతి అందజేశారు. బుధవారం మండలంలోని సింగారం కోట గండి గ్రామ ప రిధిలో ఉన్న అతి పురాతన శ్రీ మల్లికార్జున స్వామి వారి పా దాల గుడి అభివృద్ధికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించినట్లు ఆలయ మాజీ డైరెక్టర్ సొన బోయిన సతీష్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.కాకతీయులు పాలించిన పుట్ట కోటపై స్వామి వారి పాదాలు వెలసి ఉండటం సింగారం గ్రా మ ప్రజలకు గర్వకారణమని అన్నారుఆలయ అభివృద్ధి ది శగా దాతల సహకారంతో నీటి బోరు వేయడం జరిగిందని, అ లాగే టైల్స్, రంగులు, స్వామి వారి చిత్రపటాలు తదితర ప నులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ చర్యలతో భక్తులకు మౌలిక సౌకర్యాలు మరింత మెరుగుపడ్డాయని తెలిపారు.గతంలో కోట సమీ పం నుంచి ఐలోని మల్లన్న ఆల యం వరకు సొరంగ మార్గం ఉండేదని పూర్వికులు చెప్పిన ట్లు ఆయన పేర్కొన్నారు. స్వా మి వారి పాదాల వద్ద భక్తితో మొక్కుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల అచంచల విశ్వాసమని అన్నారు.ఈ సందర్భంగా బండి సంజ య్ కుమార్ సింగారం గ్రా మంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారి పాదాల గుడికి ఆహ్వానిస్తూ, ఆలయానికి సం బంధించిన చిత్రపటాలు, ప్రెస్ కటింగ్స్ చూపించి, దీ ప-దూప-నైవేద్యాల నిర్వహణ, ఆల య అభివృద్ధి అవసరాలపై వివరించారు.దీనికి స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆ లయ అభివృద్ధి పనులకు సహకరిస్తామని తగు శాఖలకు విషయాన్ని తెలియజేస్తానని హామీ ఇచ్చారని ఆలయ స తీష్ తెలిపారు.

చేయడం, బహిరంగ మల మూత్ర విసర్జన చేయకుండా చేస్తాను అన్నారు. గ్రామం లో పచ్చ దానం కోసం గ్రామం అంతా చెట్లు పెట్టనున్నట్లు తెలిపారు.తను చేయపోయే పలు కార్యక్రమం లు బుధవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కు కలిసి వివరించారు.గ్రామ అభివృద్ధికి తన సహకారం ఉంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## ఉత్సాహంగా న్యూఇయర్ వేడుకలు

గూడూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త

మండలంలో నూతన సంవత్స రానికి స్వాగతం పలుకుతూ బుధవారం రాత్రి మండల వ్యాప్తంగా ఉత్సా హంగా వేడుకలు జరుపుకున్నారు. 2025కు వీడ్కోలు పలుకుతూ, 2026 నూతన సంవత్స రాన్ని స్వాగతిస్తూ మండల కేంద్రంతో సహా గ్రామాల్లో చిన్నారుల నుండి వృద్దుల వరకు సంబురాలు జరుపుకున్నారు. విందు వినోదాలతో యేడాది చివరిరోజును ఎంజాయ్ చేసారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న బేకరీలు కొనుగోలు దారులతో కిటకిటలాడాయి. పోటాపోటీ వ్యాపారంలో భాగంగా అంతే పోటాపోటీగా కొనుగోలు దారులకు ఆఫర్లు ఇచ్చారు. ఖరీదు చేసిన కేక్‌ను బట్టి కూల్‌డ్రింక్స్ బాటిల్స్ ఉచితంగా అందజేసారు. యువకుల నుండి వృద్దుల వరకు మిత్రులుగా ఉన్నవారు బృందాలుగా ఏర్పడి ఎక్కడివారక్కడ విందువినోదాల్లో మునిగిపోయారు. అర్ధరాత్రి దాటిన తర్వాత హ్యాపీ న్యూయర్ అంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బాణాసంచా పేల్చి కేరింతలు కొట్టారు. ఇళ్ల ముంగిళ్లలో రంగురంగుల న్యూఇయర్ ముగ్గులు తీర్చిదిద్దేందుకు కలర్స్ ఖరీదుకు కూడా పోటీ పడ్డారు. ఇదిలా ఉండగా నూతన సంవత్సర వేడుకల పేరుతో మద్యం సేవించి మితిమీరి ప్రవర్తించవద్దని రెండు రోజులుగా సోషల్‌మీడియా ద్వారా హెచ్చరిస్తున్న పోలీసులు బుధవారం రాత్రి ప్రత్యేక నిఘా కొనసాగించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు.

# మున్సిపల్ అధికారుల వింతపోకడ..!

**- ఆరోగ్యానికి వాకింగ్ చేస్తే ఫీజులా..!?**

**- బతుకమ్మకుంట పార్కుప్రవేశ రుసుంపై ప్రజల అభ్యంతరం**

**- ఈవిషయమై ఎమ్మెల్యే స్పందించాలి**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ పట్టణంలో ఇటీవల అభివృద్ధి చేసిన బతుకమ్మ కుంటకు ప్రవేశరుసుములు విధించడంపై పట్టణ ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేసిన ప్రజల ఆస్తికి మళ్లీ ప్రజల నుంచే డబ్బులు వసూలు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఆరోగ్యం మెరుగుపడాలనే ఉద్దేశంతో ప్రతీరోజు ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలపై ఈ రుసుములు భారం అవుతాయని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. జనగామలో చిన్నపిల్లలు ఆడుకోవడానికి సరైన పార్కులు లేని పరిస్థితిలో బతుకమ్మ కుంటలోని చిల్డ్రన్స్‌పార్క్‌కు కూడా ప్రవేశ రుసుము వసూలు చేయడం అన్యాయమని తల్లిదండ్రులు అంటున్నారు. ప్రజల ఆరోగ్యం, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కనీసం వాకింగ్‌కు, చిన్నపిల్లల ఆటలకు ఉచితంగా అనుమతించాలని పలువురు కోరుతున్నారు. దీనిపై జనగామ ఎమ్మెల్యే చొరవ తీసుకుని అధికారులతో మాట్లాడి ఎలాంటి రుసుమలు వసూలు చేయకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**- మున్సిపల్ అధికారులు పెట్టిన నిబంధనలు..:**

బతుకమ్మకుంట పరిశుభ్రముగా ఉంచేందుకు, నిర్వహణకోసం కొన్ని నిబంధనలు చేర్చడం జరిగిందని మున్సిపల్ అధికారులు ప్రకటించారు. ఉదయం 6గంటల నుండి 8 గంటల వరకు, సాయంత్రం 5గంటల నుండి 6గంటల వరకు అందరిని ఉచితంగా అనుమతించబడునని. తదుపరి వేళల్లో బతుకమ్మ కుంటకు అనుమతికి ఒక్కరికి రూ.5/ల చొప్పున చెల్లించాలని, చిల్డ్రన్స్‌పార్క్ యందు ప్రవేశం కొరకు ఒక్కరికి రూ.10/ల చొప్పున చెల్లించవలసి ఉండునని, నెలసరి కార్డు కోసం రూ.100/ ల చొప్పున చెల్లించి అనుమతి పొందాలని, ప్రతీరోజు రాత్రి 8గంటలకు బతుకమ్మ కుంట మూసి వేయబడునని ప్రకటన ద్వారా తెలిపారు.

**- బతుకమ్మ కుంట పార్క్‌లో డబ్బులువసూలు సరైంది కాదు..: రాంపల్లి మౌనిక (జనగామ)**



బతుకమ్మ కుంట పార్క్‌కు వచ్చే సందర్శకుల నుంచి డబ్బులు వసూలు చేయడం అనేది సరైంది కాదు. పబ్లిక్ పార్క్‌గా ఉన్న బతుకమ్మ కుంటను ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉంచాలి. పార్క్‌లో ప్రవేశానికి లేదా ఇతర కారణాలతో డబ్బులు వసూలు చేయడం అన్యాయం. ప్రజల పన్నుల డబ్బులతో అభివృద్ధి చేసిన పార్క్‌ను మళ్లీ ప్రజల నుంచే వసూలు చేయడం సరైన విధానం కాదు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, స్పష్టత ఇవ్వాలి.

# అయన సంకల్పం

# ఆదర్శ గ్రామానికి తొలి అడుగు

**కలెక్టర్ సహకారం కోరిన సర్పంచ్**

**గ్రామ అభివృద్ధి కోసం**

**సర్పంచ్ జీతం త్యాగం**

హన్మకొండ బ్యూరో.డిసెంబర్ 31.(ప్రభాత వార్త)

ఉన్న ఊరు, కన్నా తల్లి కి మించింది ఏది ఉండదు అని అంటారు. అది నిజం చేయడానికి ఒక మహానుభావుడు పూనుకున్నాడు.తను పుట్టి పెరిగిన ఊరును, అక్కడి ప్రజలను, గ్రామాన్ని బాగుచేయాలని కంకణం కట్టుకున్నాడు. ఉత్తమ గ్రామ పంచాయితీగా, ఆదర్శ గ్రామంగా చేయాలన్నదే ఆయన ఆలోచన. అందులో మొదటి అడుగు సఫలీకృతం అయ్యాడు. తన ఊరు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా తన మనిషిని గెలిపించుకొని హన్మకొండ జిల్లాలోనే శభాష్ అనే విదంగా ఎన్నికలో తన మార్క్ చూపెట్టాడు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో హన్మకొండ జిల్లా, బీమాదేవురాపెల్లి మండల్, రంగయ్య పెల్లి లో రజితను నిలపెట్టి గెలించించిన విషయం విధితమే. ఒక్క రూపాయి



తీసు కోకుండ రజితకు ఓటు వేసి గెలిపిస్తే నేను గ్రామానికి బతుకమ్మ అట కోసం ఒక్క ఎకరం స్థలం కొని ఇస్తా నని చెప్పి అదే మాట నిజం చేసాడు. రంగయ్య పెల్లి గ్రామమ్ ప్రజలు ఒక్క రూపాయి ఓట్ల కోసం తీసుకోకుండా రజితకు ఓటు వేసి గెలిపించారు. వెంటనే 30లక్షల రూపాయలతో ఒక ఎకరం స్థలం కొని గ్రామానికి గిఫ్ట్ గా ఇచ్చారు.ఎంత సంపాదించిన ఉన్న ఊరు ను బాగు చేసుకోవాలని తను తీసుకున్న నిర్ణయం జిల్లా ప్రముఖులు, మేధావులు, అభినందనలు తెలుపుతున్నారు. నా ఊరు గురించి నాల్గురు మాట్లాడుకోవాలి..... ఎల్. తిరుపతి రెడ్డి.ఎల్ టీ ర్ (లైఫ్ సైన్స్)మేనేజంగ్ డైరెక్టర్.నా ఊరు గురించి జిల్లా, రాష్టం మొత్తం గొప్పగా చెప్పుకోవాలి అని పునుకున్న తిరుపతి రెడ్డి ని ఇటు గ్రామ ప్రజలు, అటు మండలం ప్రజలు అభినందిస్తున్నారు.తిరుపతి రెడ్డి కి అవకాశం ఉన్న తను పోటీ చేయకుండా గ్రామం లో ఉండే ఒక యు ట్యూబర్ ను సెలక్ట్ చేసి ఆమెను గెలిపించాడు.తిరుపతి రెడ్డి వార్త ప్రతినిధి తో మాట్లాడు తుగత 7 సంవత్సరాలనుండి తన గ్రామనికి తనకీ తోచిన విదంగా సహాయం చేసినట్లు తెలిపారు.పోచమ్మ గుడి మొదలు కొని గ్రామం లో సీసీ టీవీ కెమెరా లు, గ్రామంలో ఇంటర్ రోడ్స్,తదితర కార్యక్రమం చేసినట్లు వివరించారు.ప్రస్తుతం తన గ్రమన్ని ఆదర్శ గ్రామం గా తీర్చి దిద్దటానికి పునుకున్నట్లు తెలిపారు.మొదట బతుకమ్మ అట కొసం ఒక ఎకరా స్థలం 30లక్షలు పెట్టి కొన్నట్లు తెలిపారు. అందులో సెంటర్ లైటింగ్, చుట్టూ కాంపౌండ్ తదితర పనులు చేయనున్నారు.మొదట బెల్ట్ షాప్ లేకుండా చేయడం, బహిరంగ మల మూత్ర విసర్జన చేయకుండా చేస్తాను అన్నారు. గ్రామం లో పచ్చ దానం కోసం గ్రామం అంతా చెట్లు పెట్టనున్నట్లు తెలిపారు.తను చేయపోయే పలు కార్యక్రమం లు బుధవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కు కలిసి వివరించారు.గ్రామ అభివృద్ధికి తన సహకారం ఉంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**-కుటుంబానికి సమయాన్ని కేటాయించాలి**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలం పాటు కర్తవ్య నిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీస్ అధికారులను పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ హాజరై రిటైర్డ్ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..పోలీసు సేవలు అత్యంత కఠినమైనవని, కుటుంబ సౌకర్యాలను పక్కనబెట్టి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేయడం పోలీస్ సిబ్బంది ప్రత్యేకతగా పేర్కొన్నారు. అనేక ఒత్తిడులు, సవాళ్ల మధ్య విధులను సమర్థవంతంగా నిర్వహించిన రిటైర్డ్ అధికారుల సేవలు ప్రశంసనీయమని తెలిపారు. పదవీ విరమణ అనంతరం ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇకపై కుటుంబ సభ్యులతో మరింత సమయం గడిపి సంతృప్తికరమైన జీవితం గడపాలని సూచించారు.

**-సన్మానితులైన అధికారులు :** వి. రవీందర్ - ఏఆర్ ఎస్ఐ, భూపాలపల్లి హెడ్‌క్వార్టర్స్ఎన్. సాంబయ్య - ఏఎస్ఐ, డీసీఆర్‌బీ, భూపాలపల్లి డీపీఓ ఈ సందర్భంగా రిటైర్డ్ అధికారులకు వారి కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందజేసి, వారి విశిష్ట సేవలను ఘనంగా గుర్తించారు. ఈ సన్మాన కార్యక్రమం ద్వారా పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి గౌరవం లభించడమే కాకుండా, ప్రస్తుత పోలీస్ సిబ్బందికి కూడా ప్రేరణనిచ్చేలా ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, అడ్మిన్ ఆర్ఐ రత్నం, పోలీస్ సంఘం ప్రతినిధి మర్కాల యాది రెడ్డి, రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి టూర్‌లో ప్రోటోకల్ ఉల్లంఘణ

**సమీక్ష సమావేశంలో ఏర్పాటు**

**చేసిన ప్లెక్సీలో లేని మంత్రి లక్ష్మణ్ ఫోటో**




జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 31ః

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రాష్ట్ర ఎస్సి,ఎస్టీ, దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార పర్యటనలో అధికారుల నిర్లక్ష్యం పరకాష్టకు చేరింది. జిల్లా కలెక్టరేట్‌లో భూపాలపల్లి, హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఏర్పాటుచేసిన ప్లెక్సీలో శాఖకు సంబంధించిన మంత్రి ఫోటోనే లేకపోవడంతో కలకలం రేగింది. శాఖపరమైన సమీక్షలో సంబంధిత అధికారులతో మంత్రి సమావేశం అవుతున్నారని సమాచారం ఉన్నప్పడికి మంత్రి ఫోటోలేకుండా ప్లెక్సీ ఏర్పాటుచేయడం అధికారుల నిబద్దతకు అద్దం పడుతుంది. మరి కలెక్టర్ రాహుల్‌శర్మ మంత్రి పర్యటనలో జరిగిన ప్రోటోకల్ ఉల్లంఘణ కారకులపై చర్యలకు ఉపక్రమిస్తారో చూడాలి.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటన విడుదల చేశారు. నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం, సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధిని తీసుకు రావాలని ఆకాంక్షి ంచారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజల సహకారం కొనసాగాలని, జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగుతూ జిల్లా అబివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలో ఎమ్మారై మిషన్ ఏర్పాటు

భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

ప్రజల సౌకర్యార్థం వంద పడకల ప్రభుత్వాసుపత్రిలో త్వరలోనే ఎమ్మారై మెషిన్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో హెచ్డిఎఫ్సి బ్యాంకు సి ఎస్ ఆర్ నిధుల నుండి ఎమ్మారై మిషన్ కొనుగోలుకు చెక్కును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, హెచ్డిఎఫ్సి బ్యాంకు రీజినల్ హెడ్ వెంకటేష్ చల్వార్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హెచ్డిఎఫ్సి బ్యాంకు చెక్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య సేవలకు వచ్చే రోగుల



సౌకర్యార్థం ఎమ్మారై మిషన్ ను అతి త్వరలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఎమ్మారై సేవలకు ఎంజీఎం ఆస్పత్రి కి లేదా ఏదైనా ప్రైవేటు ఆసుపత్రులకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు అలాంటి అవసరం లేకుండా భూపాలపల్లి జిల్లా కేంద్రానికే కాకుండా భూపాలపల్లి జిల్లా సరిహద్దునున్న ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర ప్రజలకు సైతం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఎమ్మారై మిషన్ ఏర్పాటు హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ను కోరగా సి ఎస్ ఆర్ ద్వారా అందించడం సంతోషకరమైన విషయం అన్నారు. ఎమ్మారై మిషన్ ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సర్కిల్ హెడ్ కర్ణాకర్ రెడ్డి, బ్రాంచ్ హెడ్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహం సందర్శించిన మంత్రి అడ్లూరి

### విద్యార్థులతో మంత్రి ముఖాముఖి

భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని బుధవారం రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్స్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో ముఖాముఖి గా మాట్లాడారు. విద్యార్థులు ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సంరక్షణ చర్యలు తీసుకుంటుందని సూచించారు. ఇటీవల జరిగిన ఘటనకు సంబంధించి మంత్రి ఆరా తీశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇకపై ఇలాంటి ఘటనలు ఎట్టి పరిస్థితిలో చోటు చేసుకోవద్దని అధికారులను ఆదేశించారు. అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో ఎదుర్కొంటున్న సమస్యలు ఏమైనా ఉంటే చెప్పాలని ఆయన ప్రత్యేకంగా కొంతమంది విద్యార్థులతో సంభాషించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు పలు అంశాలను స్నేహ పూర్వకంగా మంత్రికి తెలిపారు. వసతిగృహంలో ప్రత్యేకంగా విద్యార్థుల రక్షణకు షీ టీమ్స్ ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షి ంచాలని ఎస్పికి సూచించారు. అలాగే బయటి వ్యక్తులు ఎవరు లోపలికి ప్రవేశించకుండా బందోబస్తుని పకడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేశారు. విద్యార్థులు ఇబ్బంది పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారంతో పాటు విద్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధనకు వ పకడ్బంది పర్యవేక్షణ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. వసతి గృహంలో వంట సిబ్బంది సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల యొక్క భద్రత విద్య నాణ్యమైన ఆహారం ఆరోగ్యం...అకౌంటబిలిటీ ఈ ఐదు అంశాలు పై అధికారులు దృష్టి సారించి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, మంత్రి ఓఎస్డి వై జె విజయ్ కుమార్, పిఆర్ఓ అమృత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

### -మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి

సంగెం, డిసెంబర్ 31, ప్రభాతవార్త



గ్రామాల అభివృద్దే ధ్యేయంగా చేయాలని సంగెం మండల మాజీ ఎంపీపీ కందకట్ల కళావతి అన్నారు. ఇటీవల స్థానిక ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్ లకు మాజీ ఎంపీపీ కళావతి శుభాకాంక్షలు తెలియజేస్తున్న నేపథ్యంలో బుధవారము తీగరాజుపల్లి గ్రామ సర్పంచ్ కర్నుగుత్త గోపాల్‌ను మాజీ ఎంపీపీ కళావతి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని 33 గ్రామపంచాయతీ ఎన్నికల్లో 21 మంది కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో ఘనవిజయం సాధించడం హర్షనీయమని సర్పంచులు గ్రామాల అభివృద్ధి దేయంగా పనిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క అర్హులైన నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందించి రాబోయే 2029 లో మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నీ అధికారంలోకి తెచ్చి మరోసారి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆమె అన్నారు. త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో అత్యంత మెజార్టీ స్థానాల్లో గెలిపించుకోవాలని ఆమె తెలిపారు. అనంతరం సర్పంచ్ గోపాల్ ను శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంగెం మండల అన్ని గ్రామాల సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు, వార్డు నెంబర్లకు ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కందకట్ల నరహరి నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

పర్వతగిరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

పర్వతగిరి మండలంలోని అన్నారం పల్లవి మోడల్ స్కూల్ లో జరుగుతున్నటువంటి 44వ రాష్ట్ర స్థాయి పోటీలు రెండవ రోజు కూడా ఉత్సాహంగా కొనసాగాయి. బుధవారం తెలంగాణ మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య హాజరై క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించి క్రీడాకారులకు పలు సూచనలు అందజేశారు. తాను మామూలు పశువుల కాపరి నుండి రాష్ట్ర స్థాయి క్రీడా కారుడిగా, పిల్లల డాక్టర్‌గా, తెలంగాణ రాష్ట్ర మొదటి ఉప ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడానికి ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎంతగానో ఉందని తెలిపారు. మీరు కూడా ఉపాధ్యాయుల సూచనల మేరకు చదువుల్లో క్రీడల్లో రాణించాలని కోరారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో షూటింగ్ బాల్ క్రీడలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు సన్మానం చేసి అభినందించారు.



## పాస్టర్ కుటుంబాలకు దుస్తులు పంపిణీ

### సహాయ సహకారాలు అందించిన ఎంపీ రవిచంద్ర

వరంగల్ సిటీ డిసెంబర్31 ప్రభాతవార్త



వరంగల్ మండిబజార్ నిజాంపుర లోని సెంటెనరి ట్రినీటి బాప్టిస్ట్ చర్చిలో వరంగల్ క్రిస్టియన్ సొసైటీ ఐక్య వేదిక వారి ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పాస్టర్ కుటుంబాలకు రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర దుస్తులు అందచేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులైన కీ.శే వద్దిరాజు నారాయణ వెంకటనరసమ్మ లను జ్ఞాపకార్థం, క్రిస్మస్, నూతన సంవత్సరం దృష్ట్యా వ్యక్తిగత సహాయకులు వీణవెంక కిరణ్ కుమార్ చే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పలువురు పాస్టర్స్ మాట్లాడుతూ మా కుటుంబ పెద్దగా వద్దిరాజు రవిచంద్ర ప్రతి సంవత్సరం ఎంతో మంది బీద కుటుంబాలకి అండగా నిలిచి సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రెవ గంధం అరుణ్ జేమ్స్, ఛైర్మన్ నరిగోమ్ముల దీన్ దయాల్. వైస్ ఛైర్మన్ ఎమ్మెస్ రాజు పాస్టర్, ఎమ్మెస్ శామ్యూల్, స్థానిక సంఘ కాపరి డాక్టర్ బి వినయ్ కుమార్, స్థానిక పాస్టర్స్ అబ్రహం. వస్కూల వివేక్. జేమ్స్ ఎవరైజర్. రాజు. ప్రమోద్ కుమార్ తో పాటు స్థానిక నిజాంపూర్ చర్చ్ ప్రెసిడెంట్ పీకే విజయ్ కుమార్, జేజే విల్సన్, పెన్ను శ్రీనివాస్, రవిచంద్ర యువసేన సభ్యులు సిరిమల్ల కిరణ్, ఎండి షారుక్, నాగపురి రమేష్, నన్నపరపు సందీప్, ఏరుకొండ వినయ్, సమీర్, మహమ్మద్ సుభాన్ పాషా, మహమ్మద్ అజారుద్దీన్, మరియు స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాస్టర్స్ పాల్గొన్నారు..

## ఆంగ్లభాష పైపట్టు ఉద్యోగానికి తొలిమెట్టు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 31 ప్రభాతవార్త :

ఆంగ్ల బాషాపై పట్టు, ఉద్యోగానికి తోలి మెట్టు అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అన్నారు. విశ్వవిద్యాలయ ఆంగ్ల విభాగ సెమినార్‌హాల్ లో నిర్వహించిన విశ్వవిద్యాలయ సెంటర్‌ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ (దినిలిగి), 54వ బ్యాచ్ ముగింపు సమావేశంలో సెల్ట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.మేఘనారావు అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిధిగా పాల్గొని, 40రోజుల "కమ్యూనికేషన్ స్కిల్స్ అండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్" తరగతుల ముగింపు సమావేశంలో పాల్గొని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఆంగ్లబాషాపై పట్టు అవకాశాల వారధిగా ఉందన్నారు. ప్రపంచంలో ఎక్కడైనా బతకవచ్చునని, ఆర్ట్స్ విభాగాల ఇంచార్జ్ డీన్ ఆచార్య బి.సురేష్ లాల్ మాట్లాడుతూ నామమాత్రపు రుసుముతో ప్రతీరోజు సాయంత్రం, 40రోజులపాటు నిర్వహించు తరగతులు విద్యార్థులు వినియోగించుకొని అభివృద్ధి చెందాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.దీపాజ్యోతి, డాక్టర్ పి.నిర్మల, డాక్టర్ జే.శ్రీనివాస్, డాక్టర్ మల్లేశంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టులో రాష్ట్ర స్థాయికి ఎంపిక

మహాదేవపూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న నిట్టూరి అక్షయ, వడ్లకొండ నవ్యశ్రీ జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలో మ్యాథమెటిక్స్ ఫోరం నిర్వహించిన మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టులో కాళేశ్వరం గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కాళేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాసిరి అన్నపూర్ణ మాట్లాడుతూ..జిల్లా స్థాయిలో రెండు, మూడు స్థానంలో నిలిచిన నిట్టూరి అక్షయ, వడ్లకొండ నవ్యశ్రీ లను వారు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ఇదే విధమైన ప్రదర్శన కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. తోటి విద్యార్థులు కూడా పట్టుదలతో చదివి మరెన్నో విజయాలు అధిరోహించాలని వారు కోరారు. కార్యక్రమంలో వరహాల విజయశ్రీ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

**జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్,ఐపిఎస్.**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో

ప్రభాత వార్త.



ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఐపిఎస్ ప్రజలకు మీడియా మిత్రులకు జిల్లా పోలీస్ అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## దశదిన కర్మలకు హాజరై చిత్రపటానికి పూలువేసిన బడే నాగజ్యోతి.

మంగపేట డిసెంబర్31, ప్రభాతవార్త.



మండలంలోని మంగపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నూనె లింగయ్య తండ్రి గారైన నూనె కనకయ్య ఇటీవలే మృతి చెందగా బుధవారం వారి స్వగృహంలో జరిగిన దశదిన కర్మలకు హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి ధైర్యాన్ని, చెప్పారు. వీరి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ,బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

## షోరూం ను ప్రారంభించిన. చైర్మన్ తోట రమేష్.

మంగపేట డిసెంబర్ 31, ప్రభాతవార్త.



మంగపేట మండలంలోని రాజుపేట గ్రామంలో నూతనంగా రెడీ మేడ్ షోరూం ను బుధవారం చైర్మన్ తోట రమేష్ తో కలిసి రెబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి, శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగరమేష్ ఈషాప్ యజమాని భూపతి రాజుకు షాప్ మంచిగా నడిచి, మీరు వృద్ధులోకి రావాలి అని ఈకొత్త సంవత్సరం మీకు మీ కుటుంబ సభ్యులందరికీ మంచిగా కలిసి రావాలి అని దీవించారు ఈకార్యక్రమంలో కర్రీ శ్రీను, ఇందారపు రమేష్, మునిగల మహేష్, సంతోష్ స్థానికులు పాల్గొన్నారు

## హ్యాపీ న్యూ ఇయర్.. 2026కు విద్యార్థుల వినూత్న స్వాగతం

**చిట్యాల రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**

నూతన ఆశలు, కొత్త సంకల్పాలతో న్యూ ఇయర్ మన జీవితాల్లోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యా మందిర్ పాఠశాల విద్యార్థులు ఆంగ్ల నూతన సంవత్సరానికి వినూత్నంగా స్వాగతం పలికారు. హ్యాపీ న్యూ ఇయర్ 2026 అక్షరాల ఆకారంలో కూర్చొని విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్, ఉపాధ్యాయుల రాణి, లావణ్య, వేణు, లూసిక, స్వాతి, రాజేశ్వరి, యాదగిరి, హర్షిణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు క్రమశిక్షణతో వరుసలుగా కూర్చొని అక్షరాలు, అంకెల రూపాన్ని స్పష్టంగా ఆవిష్కరించారు. విద్యార్థుల సృజనాత్మకత, సమిష్టి కృషిని ప్రతిబింబించిన ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు ఇచ్చిన ఈ సందేశం పలువురిని ఆకట్టుకుంది.

# మంగపేట ఏటునాగారం ప్రధాన రహదారికి మరమ్మత్తులు చేపట్టాలి

**బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి.**

**మంగపేట డిసెంబర్31, ప్రభాతవార్త.** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయినా కూడా మంత్రి సీతక్క ఏటూరు నాగారం నుండి మంగపేట కు వచ్చే ప్రతి సారి అదే రహదారి మీదుగా వస్తున్న కూడా ఆమె కంటికి రహదారిపై ఉన్న గుంతలు కనపడడం లేదా, మంత్రి అయి రెండు సంవత్సరాలైనా కూడా ఈ ప్రధాన రహదారులను పట్టించుకోక పోవడం సిగ్గుచేటు అని బీ ఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి బుధవారం విమర్శించారు. రు. ములుగు నియోజకవర్గం లోనే అతి పెద్ద మండలం అయినా మంగపేట మండలానికి జిల్లా కేంద్రానికి కలిపే ప్రధాన రహదారి ఇదే కావడం ఈ రహదారి వెంబడి ప్రజలందరూ జిల్లా కేంద్రం లోని వివిధ పనులకు గాని హాస్పటల్ కు వెళ్లే టప్పుడు ప్రజలు నరకయాతన పడుతున్నారు, ఈ గుంతలలో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి పడిపోయి యాక్సిడెంట్లు అయిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. అయినా కూడా మంత్రి సీతక్క అతిపెద్ద మండలానికి ఏకైక రహదారిగా ఉన్న ఈ రోడ్లు మరమ్మత్తులు చేయకపోవడం సరైన చర్య కాదు , నియోజకవర్గాన్ని విపరీతంగా అభివృద్ధి చేస్తున్నాము అని చెప్పుకుంటున్న మంత్రికి ఈ రోడ్డు మీదుగా వస్తున్నా తనకు గుంతలు కనపడడం లేదా, అభివృద్ధి చేస్తున్నాము అని చెప్పుకునే మంత్రి సీతక్క ఒక పెద్ద



మండలన్ని జిల్లా కేంద్రానికి కలిపే అతి ప్రధానమైన రహదారిని మరమ్మతులు చేసే పరిస్థితి లేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు, మీరు చేస్తున్న అభివృద్ధి ఎక్కడ ఉంది, అతి పెద్ద మండలాన్ని జిల్లా కేంద్రాన్ని కలిపే అతి ప్రధానమైన రహదారిని మరమ్మత్తులు చేయలేని మీరు ములుగు నియోజకవర్గన్ని అభివృద్ధి చేశామంటే అంటే ప్రజలు నమ్ముతారా?, మరో 20 రోజులలో ఆసియా ఖండంలో అతిపెద్ద మహా జాతర ప్రారంభం కాబోతున్న తరుణంలో, లక్షలాది మంది ప్రజలు, భద్రాద్రి కొత్తగూడెం, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ ఘడ్ ఈ రహదారి మీదుగా లక్షలాది మంది భక్తులు ఆ తల్లుల దర్శనానికి వస్తుంటారు, ఇంత ప్రాధాన్యత కలిగిన రహదారునికి ఇప్పటివరకు మరమ్మత్తులు చేయకపోవడం అంక్షేపణ ఆశ్చర్య మహా జాతరకు 150 కోట్లు నిధులు మంజూరు చేశామని చెప్పుకునే మీరు పది కిలో మీటర్ల ప్రధాన రహదారికి మరమ్మతులు చేయకపోవడం సరైన చర్య కాదు,ఇప్పటికైనా మంత్రి సీతక్క స్పందించి మంగపేట మండల ప్రజల దృష్టిలో ఉంచుకొని తక్షణమే ఈ రోడ్డును మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని, నిధులు మంజూరు అంటే రోడ్డు పాడైన అక్కడక్కడ రోడ్డు వేయడం కాదు , కమలాపురం నుండి ఏటురునాగరం వరకు ఒక లేయర్ బీట్ మంజూరు చేసి, నిధులు విడుదల చేసి వెంటనే పనులు చేపట్టాలి లేని పక్షంలో మంగపేట మండల ప్రజలతో కలిసి రోడ్డు మరమ్మత్తులు చేసే వరకు ఆందోళన చేయడానికి కూడా వెనకాడమని అన్నారు, ఈ కార్యక్రమంమండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోరెం సంతోష్,కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కని శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు , పప్పు వెంకట్ రెడ్డి చిలకమర్రి రాజేందర్, చీకుర్తి సుధాకర్, పబ్బోజు సత్యనారాయణ, గాదె శ్రీనివాస్ చారి , యాదండ్ల రాజయ్య, చల్లగురుగుల తిరుపతి, పగడాల వెంకట్ రెడ్డి , పంజాల సత్యం, గంగుల శ్రీను, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఉడుగుల శ్రీనివాస్, మునిగేలా సాంబులు, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, యూత్ నాయకులు ముప్పారాపు సందీప్ , కమలాపురం గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ బీస్ సాంబయ్య, కొత్త మల్లూర్ గ్రామ సోషల్ ఇంచార్జ్ మునిగేలా నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం

**ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవిచంద్ర**




**ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 31,:** ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ అధికారి చిలువేరు రవిచంద్ర అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం స్థానిక ప్రైమరీ స్కూల్ నుండి బస్టాండ్ వరకు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంజియూ అధికారులకు అదనపు బాధ్యతలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 31** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలోని మైనారిటీ ఎస్సీ,ఎస్టీ,సెల్, ఓబీసీ సెల్ చైర్మన్లు, వెబ్ సైట్ మేనేజ్మెంట్, అల్యుమ్నై అఫైర్స్ నూతన కోఆర్డినేటర్ల నియామకం జరిగింది. ఎస్సీ ఎస్టీ సెల్ చైర్మన్ గా సైన్స్ కళాశాల అధ్యాపకులు డా ప్రేమ్ సాగర్, ఓ బి సి సెల్ కు డా ఏం జ్యోతి, మైనారిటీ సెల్ డా ఆర్ సబీనా హెరాల్డ్, ఎం జి యు వెబ్సైట్ మెయిం టెనెన్స్ కోఆర్డినేటర్ గా కంప్యూటర్ సైన్స్ విభాగ అధ్యాపకు రాలు ఎం జ్యోతిరాణి, అల్మినా అఫైర్స్ కోఆర్డినేటర్ గా ఈ ఈఈ విభాగం అధ్యాపకురాలు టి మోనికను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో విద్యార్థుల సంక్షేమం కు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వారికి కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధికారులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## అట్టహాసంగా గ్రేటర్ వైశ్య బిజినెస్ లీడర్స్ సంస్థ ఆవిర్భావం

**నల్లగొండ, ప్రభాత వార్త. డిసెంబర్ 31.**



వ్యాపారమే కుల వృత్తిగా ఎంచుకున్న వైశ్యులకు వ్యాపారాలు రోజురోజుకు బలహీనపడటం కులవృత్తిని వదిలి వేరే వృత్తి చేపట్టడం రాక ఇబ్బందులు పడుతున్న వ్యాపారస్తులందరినీ ఒకే వేదిక మీదికి తీసుకువచ్చి వారి వ్యాపార అభివృద్ధికి ఒకరికొకరు సహాయం చేసుకునేందుకుగాను, గ్రేటర్ వైశ్య బిజినెస్ లీడర్స్ అనే సంస్థ, ఘనంగా అట్టహాసంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని విశిష్ట గ్రాండ్ హోటల్లో ఆవిర్భవించింది. నిధి సంస్థ ఆధ్వర్యంలో ఈ సంఘం రూపు దిద్దుకుంది. కార్యక్రమంలో వైశ్య సామాజిక వర్గానికి చెందిన డాక్టర్లు, న్యాయ వాదులు, ట్రేడర్స్ కిరాణా జనరల్ క్లాత్ పెట్టు జ్యువలరీ, హోటల్, ఐరన్ సిమెంట్, హార్డ్వేర్, తదితర వ్యాపారాలు నిర్వహించే వ్యాపారస్తులు పాల్గొని నిధి చాప్టర్ కు జిల్లా చైర్మన్గా సాయి కృష్ణ టెక్స్టైల్స్ ప్రొప్రైటర్ నాల్లా వెంకటేశ్వర్లును ,వైస్ చైర్మన్లు గా ఉప్పల రవికుమార్, దాచేపల్లి భాను ప్రకాష్ లతో పాటుగా 11 మంది డైరెక్టర్లు 60 మంది వ్యాపారస్తులతోసంస్థ సీఈవో ఆమంచి రాజశేఖర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జివిబిఎల్ ప్రెసిడెంట్ జిల్లా ప్రసాద్ మాట్లాడుతూ త్వరలో ప్రతి జిల్లాలో జీవి బి ఎల్ సంస్థలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సంస్థ కార్యదర్శి కొండూరు వేణుగోపాల్,ఇప్పటికే సంస్థ ఆధ్వర్యంలో ఆరు చాప్టర్లను ప్రారంభించామని,సుమారు 30 కోట్ల వ్యాపారం సభ్యుల మధ్యన జరిగిందన్నారు. కార్యక్రమంలో టైటాన్ కౌన్సిల్ అధ్యక్షుడు జిల్లా ప్రసాద్, కార్యదర్శి కొండూరు రవీందర్,తరుణ్,కొండూరు వేణుగోపాల్, డాక్టర్లు రాజేశ్వరి, డాక్టర్ సందీప్ కుమార్, లకుమారపు శ్రీనివాస్, ఒరుగంటి పరమేశ ,దైవాదినం, పాల్గొన్నారు.